

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

1995లో నేను సీఎంగా ఉన్నపుడు ఉమ్మడి రాష్ట్రంలో సెకండరీ జెనరేషన్ రిఫార్మ్స్ అమలు చేశాం. టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకెళ్లాం. దాని ఫలితమే నేడు తెలంగాణ ఐటీలో నెం. 1 స్థానంలో ఉంది. సంపద సృష్టించి ఆ సంపదను సంక్షేమం రూపంలో ప్రజలకు పంచిన పార్టీ తెలుగుదేశం పార్టీ.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యత టిడిపిదే



**వచ్చే ఎన్నికలు పేదలకు, దోపిడీదారులకు మధ్య యుద్ధం**
**2047 నాటికి ఏపీ లో పేదరిక నిర్మూలన**
**టెక్నాలజీ కారణంగానే తెలంగాణ ఐటి లో నంబరు 1**
**నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీరు**
**రాష్ట్ర అభివృద్ధికి నవనిర్మాణ దీక్ష సంకల్పం తీసుకున్నాం**

## చంద్రబాబు వెల్లడి

తెలుగుజాతి అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తాం. గాడి తప్పిన రాష్ట్రాన్ని పునర్మించే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో జరిగేది క్యాష్ వార్. పేదలకు దోపిడిదారులకు జరుగుతున్న యుద్ధం అని చంద్రబాబు ప్రకటించారు. పూర్ టు రిచ్ కార్యక్రమంతో 2047 నాటికి ఏపీలో పేదలు లేకుండా అందర్నీ కోటీశ్వరుల్ని చేస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ నేతలు దోచుకున్నదంతా ప్రజలకు అప్పజెప్పే బాధ్యత టీడీపీదే నని చెప్పారు. టిడిపి మానిఫెస్టో అంశాలు కాపీ అని జగన్ చెప్పడం ఒక అర్థం లేని విమర్శ అని చంద్రబాబు కొట్టిపారేశారు. రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయి నేటికి 9 ఏళ్లు పూర్తయ్యాయి. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు శు భాకాంక్షలు అని చెప్పారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేస్తే, ఎన్టీఆర్ తెలుగుజాతి అభ్యున్నతి కోసం టీడీపీని స్థాపించారు. తెలుగు జాతి అభివృద్ధి కోసం విజన్ 2020 రూపొందించి అతితక్కువ కాలంలోనే ప్రపంచలో ఎవరూ సాధించలేని విజయాలు సాధించామని పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన పీవీ నరసింహారావు మన తెలుగుబిడ్డ అని ప్రశంసించారు. తెలుగుజాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేస్తే, ఆర్థికసంస్కరణలు తెచ్చిన వ్యక్తి పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ తెలుగు జాతి ఖ్యాతిని పెంచారు అని వివరించారు. 1995 లో తాను సీఎంగా ఉన్నపుడు ఉమ్మడి రాష్ట్రంలో సెకండరీ జెనరేషన్ రిఫార్మ్స్ అమలు చేశానని

VIIలో

# దొంగ చేతికి తాళాలు ఇచ్చారు.. ఏం జరిగింది?

**జగన్ పాలనలో అన్నివర్గాల ప్రజలూ బాధితులే**
**మరోసారి అధికారమిస్తే ఇళ్లలోకి వచ్చి దోచేస్తారు**
**అధికారంలోకి వచ్చాక లాయర్లకు ప్రత్యేక రక్షణ చట్టం**
**జగన్ వేసిన అడ్డగోలు పన్నులు తగ్గిస్తాం**
**పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని అమల్లోకి తెస్తాం**
**ప్రముఖులతో ముఖాముఖిలో యువనేత లోకేష్**



## నారా లోకేష్

జగన్ ది ఫ్యాక్షన్ మనస్తత్వం. జగన్ పాలనలో అన్ని రంగాలవారు బాధితులే. సొంత జిల్లా కడప, సొంత నియోజకవర్గం పులివెందులకి ఏం చేశాడో జగన్ చెప్పగలడా? అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సవాల్ విసిరారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం కొత్తపల్లిలో వివిధరంగాల ప్రముఖులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. సమావేశంలో లోకేష్మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలో 10కి 10 సీట్లు ఇస్తే జగన్ చేసింది ఏంటి? దొంగ చేతికి తాళం ఇస్తే ఏం జరిగింది? అందరూ దోపిడీకి గురయ్యారు. లాయర్లు, డాక్టర్లు, వ్యాపారస్తులు, టీచర్లు, ఐటి నిపుణులు అందరూ జగన్ చేతిలో బాధితులే. మిమ్మల్ని విపరీతంగా జగన్ వేధిస్తున్నారు. జగన్ పాలనలో ఏపి బీహార్ తో పోటీ పడుతుంది. ప్రస్తుతానికి షాపులు, వ్యాపారాల మీద దాడి చేస్తున్నారు. మరోసారి ఓటేస్తే జగన్ అండ్ కో ఇళ్లలోకి వచ్చి

IXలో

# ప్రతి ఎకరాకి నీరు ఎప్పటికి అందేను?

ప్రభుత్వ ఉద్దేశపూర్వక నిర్లక్ష్య వైఖరితో రాష్ట్రమంతా ప్రతి ఎకరాకు నీరందించే సువర్ణావకాశం చేజారిపోయింది.నదుల అనుసంధానంతో





సార్.. ఇది మన ప్రభుత్వ గొప్పదనం కింద చెప్పుకుంటూ స్టిక్కర్లు వేయించేనా?

ప్రతి ఎకరాకు నీరందించే విధంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో నారా చంద్రబాబు నాయుడు ప్రణాళిక రూపొందించారు. పోలవరం పూర్తి కాకపోవటంతో నదుల అనుసంధానానికి అవరోధం ఏర్పడింది. గోదావరి నుంచి పెన్నా, బనాకచర్ల క్రాస్. రెగ్యులేటర్, వంశధార, నాగావళి మహాసంగమానికి శ్రీకారం చుట్టింది. దేశంలోనే మొట్టమొదటిసారిగా కృష్ణా, గోదావరి నదుల అనుసంధానంతో పట్టిసీమను నిర్మించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన అపర భగీరథునిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోయారు. గోదావరి, పెన్నా నదుల సంగమాన్ని అయిదు దశల్లో పూర్తి చేసేందుకు చంద్రబాబు ప్రణాళిక రూపొందించారు. సాగునీటి రంగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయటంతో వ్యవసాయరంగ మనుగడకే ప్రమాదం

**పోలవరం జాప్యంతో నదుల అనుసంధానానికి అవరోధం**
**చంద్రబాబు ప్రతిపాదనలను నీరుగార్చిన ప్రభుత్వం**
**పట్టిసీమతో చరిత్ర సృష్టించిన చంద్రబాబు**
**ఎక్స్‌ప్రెస్ హైవే నూ నిర్వీర్యం చేసిన ప్రభుత్వం**
**సెంటు పట్టా పేరుతో పేదలను మోసం చేస్తున్న ప్రభుత్వం**

ఉత్పన్నం అయింది. రాజమహేంద్రవరం వేదికగా జరిగిన మహానాడులో దీనిపై సమగ్రంగా చర్చించి తీర్మానం చేశారు. అదేవిధంగా రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా తయారయింది. టిడిపి హయాంలో నారా లోకేష్ మంత్రిగా వున్నప్పుడు పంచాయతీ రాజ్ శాఖ 25 వేల కిలోమీటర్ల మేర సిమెంట్ రహదారుల నిర్మాణానికి రూ. 4.500 కోట్ల రుణాన్ని ఎఈబి ద్వారా తీసుకొచ్చి దాదాపు రూ.600 కోట్ల వరకు వ్యయం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఆ పనులన్నింటిని ఆపివేయించటం దారుణం. రాజధాని అమరావతిని రాయలసీమతో అనుసంధానించేలా రూ. 25 వేల కోట్లతో ఎక్స్ ప్రెస్ హై వే ను టిడిపి హయాంలోనే ప్రతిపాదిస్తే ప్రస్తుత ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేసింది. ఆదేతరహాలో సెంటు పట్టా భూమి పేరుతో జరుగుతున్న మోసాన్ని రాజమహేంద్రవరం వేదికగా జరిగిన మహానాడులో ఎండగట్టారు. టిడిపి అధికారంలోకి రాగానే ఆయా అంశాలపై చేపట్టాల్సిన ప్రణాళికను తీర్మానం రూపంలో ఆమోదించారు.

(టిడిపి తీర్మానాల పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

చైతన్యరథం

# యువగళం-జనవాణి

# 114 వ రోజు

## 02-06-2023

## విశ్వనాథపురం, మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గం (కడప జిల్లా). ఎన్నికల్లో మద్దతు ఇవ్వలేదని పొలాలకు నీళ్లు ఆపేస్తారా సైకోరెడ్డీ?!

ఈరోజు కొత్తపల్లి క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించి, మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలోకి అడుగుపెట్టాను. రెండురోజులపాటు ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలు నాపై చూపిన ఆదరాభిమానాలు మరువలేను. కొన్ని అరాచకశక్తులు యువగళం పాదయాత్రలో అలజడి సృష్టించడానికి ప్రయత్నించినప్పటికీ స్థానిక ప్రజలు మావెంట నిలబడి తిప్పికొట్టిన తీరు అభినందనీయం. మార్గమధ్యలో దాపాడుకు చెందిన రాజోలి నైవురెడ్డి తమ ఆవేదనను తెలియజేస్తూ... నాకు 1.75 ఎకరాల పొలం ఉంది. మాకు నీటిసౌకర్యం లేకపోవడంతో పొరుగున ఉన్న వాళ్ల నుంచి నీళ్లు తీసుకునేవాళ్ళం. నాకు నీళ్లుఇచ్చే వ్యక్తిని మా గ్రామంలోని వైసీపీ నేతలు బెదిరించారు. దీంతో పంట చేతికొచ్చే సమయంలో నీళ్లు ఇవ్వడం ఆపేశారు. దీంతో పసుపు, నువ్వుల పంట పూర్తిగా ఎండిపోయింది. రూ.65 వేల పెట్టుబడి, కష్టమంతా మట్టిలో పోసిన పన్నీరైంది. మా గ్రామంలో ఎంపీటీసీగా బీసీలకు అవకాశం వస్తే మద్దతు ఇవ్వామన్న అక్కసుతో నీళ్లివ్వకుండా అడ్డుపడ్డారని ఆవేదన చెందారు. బీసీలపై జగన్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగేళ్లలో బీసీలపై 26వేల తప్పుడు కేసులు బనాయించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇళ్లస్థలాల విషయంలో అక్రమాలను బయటపెట్టాడని బీసీ నాయకుడు నందం సుబ్బయ్యను ఎమ్మెల్యే బావమర్ది బంగారెడ్డి పట్టపగలే దారుణంగా హతమార్చారు. ఎన్నికల్లో మద్దతు ఇవ్వలేదని పొలానికి నీళ్లు ఆపేయడం వైసీపీ నేతల సైకో చేష్టలకు పరాకాష్ట కాదా? ఏ బీసీలనైతే ఇబ్బందులు పెడుతున్నారో వారే మీ సైకో సర్కారుకు గోరీ కట్టబోతున్నారు...సిద్ధంగా ఉండు జగన్మోహన్ రెడ్డీ! కొత్తపల్లి విడిది కేంద్రం వద్ద వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై వారి సాధకబాధకాలు తెలుసుకున్నాను. అడ్వకేట్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ... కోర్టుల్లో మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నాం, కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు. ఐటి ఉద్యోగి కొండయ్య మాట్లాడుతూ... జగన్ పాలనలో ఒక్క ఐటీ కంపెనీ కూడా రాకపోవడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. శ్రీనివాస్ అనే తమ్ముడు మాట్లాడుతూ... ఈ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఎత్తేయడంతో పేద విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. టీచర్లకు వివిధరకాల అదనపు పనులు చెప్పి వేధిస్తుండటంతో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందడం లేదని తెలిపారు. నవీన్ అనే మరో సోదరుడు మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఒంటిమిట్ట, గండికోట పర్యాటక కేంద్రాలుగా బాగా అభివృద్ధి చేశారు, వైసీపీ ప్రభుత్వం వచ్చాక పూర్తిగా నిర్లక్ష్యం చేశారని చెప్పారు. రాష్ట్రంలో కూల్చడం తప్ప అభివృద్ధి అంటే తెలియని విధ్వంసక ప్రభుత్వం రాజ్యమేలుతోంది. మీ అందరి ఆశీస్సులతో రాబోయే చంద్రన్న ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతిపథంలో పరుగులు తీయించి మళ్లీ గతవైభవం తెస్తుందని నేను మాట ఇస్తున్నాను. పాదయాత్ర దారిలో సీతారాంపురం గ్రామానికి చెందిన రైతులు తమ సమస్యను తెలియజేస్తూ.. మా గ్రామపొలాలకు కుందూనది నుంచి సాగునీరు అందుతోంది. కుందూ విస్తరణ పేరుతో పనులను ప్రభుత్వం ఒక ప్రముఖ సంస్థకు కాంట్రాక్ట్ ఇవ్వగా, కొందరు స్థానిక వైసీపీ నేతలు సబ్ కాంట్రాక్ట్ చేస్తున్నారు. వారు నదివెంట ఉన్న మట్టి, ఇసుకను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. విస్తరణ పేరుతో రైతుల విద్యుత్ మోటార్లు, పైప్ లైన్లు, ఇతర సామగ్రిని ధ్వంసం చేస్తున్నారు. దీనిపై కలెక్టర్, ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదు. గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు కొనసాగుతున్నప్పటికీ మట్టి, ఇసుక తవ్వకాలు ఆపడం లేదని వాపోయారు. చియ్యపాడు దళితులు తమ కష్టాలను చెబుతూ... గ్రామంలోని సర్వే నంబర్లు 598, 600ఎం.2.0 లోని మా భూముల్లో కొంత మంది వైసీపీ నాయకులు పోలీసులను అడ్డుపెట్టి ప్లాట్లు వేసుకున్నారు. కలెక్టర్, ఇతర అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన చెందారు. రాష్ట్రంలో గత నాలుగేళ్ల అరాచక పాలనను పరిశీలించిన తర్వాత ఇటీవల అమెరికా మానవహక్కుల సంఘం ఏపీలో జంగిల్ లా నడుస్తోందని నివేదికలో పేర్కొంది. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల వద్ద ఉన్న భూమి విస్తీర్ణం తగ్గిపోయిందని గణాంకాలు చెబుతున్నాయి. సిగ్గూ, లజ్జా వదిలేసిన వైసీపీ సైకోలు ఎవరేమనుకున్నా డోన్ట్ కేర్ అనే పాలసీని అవలంభిస్తూ దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. ప్రజలు చైతన్యవంతులై తిరుగుబాటు చేస్తేనే ఈ అరాచకాలకు అడ్డుకట్ట పడుతుంది.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన మొత్తం దూరం: 1470.4 కి.మీ.

ఈరోజు నడిచిన దూరం: 13.8 కి.మీ.

115 వరోజు పాదయాత్ర వివరాలు (3-6-2023)

మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గం (కడప జిల్లా):

సాయంత్రం

4.00: విశ్వనాథపురం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.

4.10: మొర్రపల్లి క్రాస్ వద్ద స్థానికులతో సమావేశం.

4.50: మైదుకూరు మున్సిపల్ ఆఫీసు వద్ద స్థానికులతో సమావేశం.

5.00: మైదుకూరు రాయలకూడలిలో బహిరంగసభ, యువనేత ప్రసంగం.

6.15: మైదుకూరు ఆర్టీసీ బస్టాండు వద్ద స్థానికులతో మాటామంతీ.

6.20: మైదుకూరు శ్రీనివాసనగర్లో స్థానికులతో సమావేశం.

6.25: మైదుకూరు బాబా గుడి వద్ద రైతులతో సమావేశం.

7.10: భూమయ్యపల్లి గుంటూరు కొట్టాల వద్ద స్థానికులతో మాటామంతీ.

7.50: భూమయ్యపల్లిలో రైతులతో సమావేశం.

8.10: భూమయ్యపల్లి విడిది కేంద్రంలో బస.



చైతన్యరథం

# మైదుకూరు నియోజకవర్గంలో దుమ్మురేపిన యువగళం

- యువకుల కేరింతలనడుమ యువనేతకు అపూర్వస్వాగతం
- దారిపొడవునా మహిళల నీరాజనాలు, వినతుల వెల్లువ

యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 114వరోజు మైదుకూరు నియోజకవర్గంలో హోరెత్తింది. యువతీయువకుల కేరింతల నడుమ అడుగడుగునా యువనేతకు అపూర్వ స్వాగతం లభించింది. దారిపొడవునా మహిళలు యువనేతకు హారతులుపట్టి నీరాజనాలు పలికారు. యువనేతను చూసేందుకు జనం రోడ్లవెంట బారులు తీరారు. వివిధ వర్గాల ప్రజలు పెద్దఎత్తున యువనేతకు ఎదురేగి తమ సమస్యలను విన్నవించారు. కొత్తపల్లి పిఎస్ఆర్ ఎస్టేట్స్ నుంచి





ప్రారంభమైన పాదయాత్ర నాగులపల్లి క్రాస్ వద్ద మైదుకూరు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. మైదుకూరు నియోజకవర్గ ఇన్ చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ నేతృత్వంలో పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు, అభిమానులు యువనేతకు ఎదురేగి స్వాగతం పలికారు. దారిపొడవునా వివిధ గ్రామాల ప్రజలు, దళితులు, రైతులు యువనేత వద్దకు వచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. కొత్తపల్లి క్యాంప్ సైట్ లో వివిధవర్గాల ప్రముఖులతో యువనేత లోకేష్ సమావేశమై వారి సాధకబాధకాలు విన్నారు. అనంతరం కొత్తపల్లి క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఖాదర్ పల్లి, చాపాడు, సీతారాంపురం, చియ్యపాడు క్రాస్, కేతవరం క్రాస్ మీదుగా విశ్వనాథపురం క్యాంప్ సైట్ కు చేరుకుంది. 114వరోజు యువనేత లోకేష్ 13.8 కి.మీ. పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1470.4 కి.మీ.మేర పూర్తయింది. 115వరోజు పాదయాత్ర పూర్తిగా మైదుకూరు పట్టణంలో కొనసాగనుంది. శనివారం సాయంత్రం మైదుకూరు రాయలకూడలిలో నిర్వహించే బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగిస్తారు.

యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:

**నీళ్లివ్వద్దని వైసిపినేతలు బెదిరించారు**

-రాజోలి బైపురెడ్డి, చాపాడు

నాకు 1.75 ఎకరాల పొలం ఉంది. ఆ పొలానికి పక్కనున్న వాళ్ల నుండి నీళ్లు తీసుకుంటా. అందుకు గాను యేటా 3 మూటలు వడ్లు ఇచ్చే వాన్ని. కానీ మాకు నీళ్లు ఇచ్చే వ్యక్తిని మా గ్రామంలోని వైసీపీ నేతలు నీళ్లు ఇవ్వవద్దని బెదిరించారు. దీంతో పంట చేతికొచ్చే సమయంలో నీళ్లు ఇవ్వడం మానేశారు. దీంతో పసుపు పంట, నువ్వుల పంట ఎండిపోయింది. రూ.65 వేల పెట్టుబడి, మా కష్టమంతా మట్టిలో పోసిన పన్నీరైంది. మా గ్రామంలో ఎంపీటీసీగా బీసీలకు అవకాశం వస్తే..నిలబెట్టాం..దానిపై కోసంతో నాకు నీళ్లు ఇవ్వకుండా చేశారు.









**రుణం తీసుకున్నానని రేషన్ కార్డు కట్ చేశారు**

-బంకా రామ్మోహన్ రెడ్డి, ప్రొద్దుటూరు

నేను బట్టలకొట్టు పెట్టుకుని వ్యాపారం చేసుకోవడానికి బ్యాంకులో రూ.5 లక్షల రుణం తీసుకున్నా. రుణం ఇవ్వడానికి ఇన్ కం ట్యాక్స్ పే చేస్తున్నట్లు చూపించాలని బ్యాంకు అధికారులు అడిగితే వెయ్యి రూపాయలు చెల్లించినట్లు డాక్యుమెంట్లలో పొందు పరిచా. దీంతో రేషన్ కార్డును తొలగించారు. కానీ తర్వాత నష్టాలు వచ్చి బట్టల షాపు కూడా తీసేశాను. మళ్లీ రేషన్ కార్డుకు అప్లై చేశా..అయినా ఇవ్వలేదు. మా అమ్మకు ప్రత్యేక రేషన్ కార్డు ఉంది..నాలుగేళ్లుగా ఆమెకు పెన్షన్ ఇవ్వలేదు. అధికారులందరినీ కలిసి పరిస్థితులను వివరించాక మూడు నెలల క్రితం నుండి ఇస్తున్నారు. నాకు నలుగురు పిల్లలు ఉన్నారు. వారిని నేను ఎలా పోషించుకోవాలి.? గతంలో రేషన్ బియ్యమే తినేవాళ్లం..ఇప్పుడు కేజీ రూ.50 పెట్టి కొనుక్కుంటున్నాం.

**విలీనం చేస్తానని మాటతప్పారు**

-ఎన్.మహేష్ కుమార్ రెడ్డి, ప్రొద్దుటూరు

2001 నుండి ఆర్ అండ్ బి డిపార్ట్ మెంట్ లో కంప్యూటర్ ఆపరేటర్ గా పొద్దుటూరులో పని చేస్తున్నా. గతంలో పాదయాత్రలో జగన్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ ప్రభుత్వంలో విలీనం చేస్తానని పాదయాత్రలో మాటిచ్చారు. దీన్ని నమ్మి నాలాంటి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ ఓట్లేశారు. కానీ ఆ హామీని అమలుచేయలేదు. రూ.18 వేల జీతంతో కుటుంబాన్ని పోషించుకోవాలంటే కష్టంగా ఉంది. ఇద్దరు పిల్లలకు కలిపి స్కూలు ఫీజులు యేడాదికి రూ.45 వేలు అవుతున్నాయి. ఈ యేడాది ఇంకా స్కూలు ఫీజులు పెంచుతున్నారు. కనీసం అమ్మఒడి కూడా మాకు రాదు.

**బిసి కార్పోరేషన్ రుణాలు లేవు**

-ఎం. రాజు, టెక్స్ టైల్ వ్యాపారి

20 ఏళ్లుగా టెక్స్ టైల్ బిజినెస్ చేస్తున్నా. షాపులు పెట్టుకోవడానికి గతంలో బీసీలకు బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు వచ్చాయి. ఇప్పుడు రుణాలు అందడం లేదు. దీంతో చిన్న షాపు పెట్టుకోవాలన్నా కనీసం రూ.3 లక్షలు అవుతోంది. ఈ ప్రాంతంలో ఉన్న టెక్స్ టైల్ పార్కు కూడా వినియోగంలో లేదు. టెక్స్ టైల్ పార్కు వినియోగంలోకి వస్తే రకరకాల వస్త్ర వ్యాపారులు ఉత్పత్తులను ప్రదర్శనగా విక్రయించుకునే అవకాశం ఉంటుంది. లోకల్ గా తయారు చేసిన ఉత్పత్తులకు సేల్స్ పెరుగుతాయి.

**నాలుగేళ్లుగా సమస్యలపై నోరు మెదపడంలేదు**

-పొట్టిబాబు, కాంట్రాక్టు ఉద్యోగి, ఆర్.టీ.పీ.సీ

రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ కార్పొరేషన్ లో 18 ఏళ్లుగా కాంట్రాక్టు ఉద్యోగిగా సేవలందిస్తున్నా. మరో ఎనిమిది ఏళ్లలో రిటైర్డ్ అవుతా. కనీసం ఇప్పటి వరకు మాకు కనీసం రిటైర్ మెంట్ అయ్యాక ఏం కల్పిస్తారో కూడా చెప్పలేదు. పాదయాత్ర సమయంలో మాతో జగన్ సమావేశమై మీరు కష్టపడండి మీ జీవితాల్ని నేను చూసుకుంటా అన్నారు. కానీ నాలుగేళ్లుగా మా వైపు కన్నెత్తి చూడలేదు. రిటైర్మెంట్ అయ్యేవారికి కొంత నిధిని కేటాయిస్తే బాగుంటుంది. 60 ఏళ్ల వయసులో మరో పనికి వెళ్లాలంటే వెళ్లలేము. మా ఎమ్మెల్యే రాచమల్లుతోనూ చర్చించాం..అయినా మా సమస్యకు పరిష్కారం దొరకలేదు.



చైతన్యరథం

# ప్రతి ఎకరాకి నీరు ఎప్పటికి అందేను?

## బి) పోలవరం రివర్స్ టెండర్ - నదుల అనుసంధానానికి గండి

పోలవరం 26 జిల్లాల సాగు, తాగు నీటికి జీవనాడి. పోలవరం ద్వారా నదుల అనుసంధానం పూర్తయితే ప్రత్యేకించి రాయలసీమ, ఉత్తరాంధ్ర రైతులందరూ బాగుపడతారు. రివర్స్ టెండరింగ్ వల్ల 15 నెలల జాప్యం వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతింది. పనులు శరవేగంగా చేస్తున్న నవయుగ కొనసాగివుంటే 2020 లోపే పోలవరం పూర్తి అయి వుండేది.

### రివర్స్ టెండరింగ్ పేరుతో రిజర్వు టెండరింగ్

శరవేగంగా సాగుతున్న పనులు అడ్డుకోవద్దని ప్రాజెక్టు అథారిటీ నిపుణులు చెప్పినా వినకుండా కక్షపూరితంగా నవయుగను తప్పించి మెఘాకు అప్పగించారు. మేఘాకు అప్పగించేందుకు టెండర్ల నిబంధనలను తుంగలో తొక్కారు. ప్రధాన డ్యాం పనులు రూ.1,548 కోట్లు, డయాఫ్రం వాల్ మరమ్మత్తు పనులు రూ.1,599.21 కోట్లు, స్పిల్ ఛానల్ చివర్లో 1,354 మీటర్ల పొడవునా కటాఫ్ డయాఫ్రం వాల్ నిర్మాణానికి రూ.683 కోట్లు, ఎత్తిపోతలకు రూ.776 కోట్ల పనులు మొత్తం మీద రూ.4,606 కోట్ల పనులు ఒక్క మేఘాకే అప్పగించడం సిగ్గుచేటు.

### జగన్ అసమర్ధతతో డయాఫ్రం వాల్ ధ్వంసం

2019 మే 30న ప్రమాణ స్వీకారం చేసిన రోజునే 71 శాతం పనులు పూర్తి చేసిన నవయుగ సంస్థను నిలిపివేసిన తరువాత సైట్ లో కాంట్రాక్టర్ లేడు. అధికారులు లేరు, ఫ్లడ్ మేనేజ్ మెంట్ చేసే దిక్కు లేక 2019 మే నుండి 2020 అక్టోబర్ వరకు అంటే 15 నెలలు పనులు చేయలేదు. అందువల్ల 2020 ఆగస్టు %--% అక్టోబర్ మధ్య వచ్చిన వరదల వలన డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని నీతి ఆయోగ్ నియమించిన హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బృందం స్పష్టం చేసింది. అదే విధంగా పనులు ముమ్మరంగా సాగిస్తున్న గుత్తుదారుని మార్చవద్దని ఆనాడే చెప్పినా మీరు వినకపోవడం వలనే అనర్ధం జరిగిందని పీపీఏ సీఎస్ కు లేఖ. పనులను అర్ధాంతరంగా ఆపివేసి 15 నెలల పాటు పురోగతి లేకుండా చేసి డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి మీ స్వార్ధం, అనుభవరాహిత్యం మరియు ఫ్యాక్షన్ మనస్థత్వం కారణాలు. నీ దృక్పదమే రాష్ట్రానికి పట్టిన ఖర్మ.

### పోలవరం పూర్తికి కేంద్రం నుంచి నిధులు సాధించలేని జగన్ రెడ్డి

జాతీయ హోదా లభించిన తర్వాత ఇరిగేషన్ కంపోనెంట్ కు 100 శాతం నిధులు భరిస్తున్నాం. దాని ప్రకారం రూ.15,688 కోట్ల నిధులు ఇస్తామని అందులో ఇప్పటికే 13,226.04 కోట్లు రీయంబర్స్ చేశాం. మిగిలిన రూ.2,441 కోట్లు మాత్రమే ఇవ్వాల్సి ఉందని డిసెంబర్ 12, 2022న పార్లమెంట్ లో కేంద్ర సహాయ మంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. 2013-14 ధరల ప్రకారం అంచనా వ్యయం రూ. 29,027.25 కోట్లు ఉండగా 2017-18 ధరల ప్రకారం రూ.47,725.74 కోట్లు. చంద్రబాబు నాయుడు గారు కేంద్రం టెక్నికల్ అడ్వైజరీ కౌన్సిల్ చేత రూ.55వేల కోట్లకు ఆమోదింపజేసుకున్న డీపీఆర్ -2 ను జగన్ రెడ్డి సాధించుకోవడానికి కనీసం ప్రయత్నం చేయలేకపోవడం సిగ్గుచేటు.

### పోలవరాన్ని టీడీపీ వరంలా మారిస్తే నేడు జగన్ రెడ్డి శాపంగా మార్చారు

ఐదేళ్లల్లో చంద్రబాబు నాయుడు గారు 28 సార్లు క్షేత్ర ప్రదర్శనలు, 82 వర్చువల్ ఇన్స్పెక్షన్ లు చేశారు



# ప్రతి ఎకరాకి నీరు ఎప్పటికి అందేను?

పరుగులు తీయించారు. ప్రతి సోమవారం పోలవరంగా మార్చి కేంద్ర, రాష్ట్ర అధికారుల సమన్వయంతో పనులు ముమ్మరం చేశారు. టీడీపీ రూ.25వేల కోట్లు అవినీతి చేసిందని జగన్ రెడ్డి ఆరోపించారు. అవినీతి జరగలేదని ఢిల్లీ హైకోర్టులో కేంద్రం అఫడవిట్ దాఖలు చేసింది. చంద్రబాబు నాయుడు గారు 5 ఏళ్లల్లో దాదాపు రూ.11,537 కోట్లు ఖర్చు పెట్టి దాదాపు 71 శాతం పూర్తి చేశారు. కాని జగన్ రెడ్డి 4 ఏళ్లల్లో 7 శాతం పనులు పూర్తి చేశారు.

### నిర్వాసితులపై జగన్ రెడ్డి నిర్లక్ష్యం

నిర్వాసితులు అవుతున్న వారికి ఎకరాకు రూ.19 లక్షలు పాదయాత్రలో హామీ – తరువాత రూ.10 లక్షలు – 2006 – 07లో ఎకరానికి రూ.1.15 లక్షల పరిహారం ఇచ్చిన భూములకు మరల ఎకరానికి రూ.5 లక్షలు నిర్వాసితులకు జగన్ రెడ్డి హామీలు ఇచ్చారు. 19.09.2022న మంత్రి అంబటి రాంబాబు అసెంబ్లీ లో మాట్లాడుతూ అసలు నిర్వాసితులకు ఎకరాకు రూ.10 లక్షల హామీ ఇవ్వలేదని అబద్ధం చెప్పారు.

### పోలవరం విధ్వంసం- నదుల అనుసంధానానికి గండి

పోలవరం పనులు పూర్తి కాకపోవడంతో నదుల అనుసంధానానికి గండి పడింది. గోదావరి నుండి పెన్నా-బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ మరియు వంశధార, నాగావళి వరకు మహా సంగమానికి శ్రీకారం చుట్టింది. చంద్రబాబు నాయుడు గారు దేశంలోనే మొట్ట మొదటి సారిగా కృష్ణా, గోదావరి నదుల అనుసంధానంతో పట్టిసీమను కట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి అపర భగీరధుడిగా చరిత్రలో నిలిచిపోయారు. గోదావరి –పెన్నా సంగమాన్ని అయిదు దశల్లో పూర్తి చేసేందుకు ప్రణాళిక రచించింది. గోదావరి జలాలు కృష్ణా డెల్టాకు 80 టీఎంసీలు మళ్లించవచ్చు. గోదావరి–పెన్నా నదుల అనుసంధానంలో భాగంగా టీడీపీ హాయంలో చేపట్టిన వరికపుడిసెల ఎత్తిపోతల పథకానికి జగన్ ప్రభుత్వం వైఎస్సార్ పల్నాడు కరవు నివారణా ప్రాజెక్టుగా పేరు మార్చింది. రూ.6,020.15 కోట్ల నుంచి రూ.7,633 కోట్లకు అంచనాలు పెంచుకున్నారు గాని ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. నదుల అనుసంధాన ప్రాజెక్టులో భాగంగా వంశధార, నాగావళికి అనుసంధానించాలి. ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదించడం వల్ల ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు గ్రావిటీలో నీటి లభ్యత సమస్య ఏర్పడుతుంది. గోదావరి-కృష్ణా-పెన్నాలో భాగమైన వైకుంటపురం ప్రాజెక్టు, బొల్లాపల్లె రిజర్వాయర్ పూర్తి చేసి బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌లను అనుసంధానం చేయాలి. సాగర్ కుడికాలువకు, సోమశిలకు అనుసంధానం చేసి రాయలసీమను సస్యశ్యామలం చేయాలి.

### తీర్మానం:-

పోలవరం ప్రాజెక్టును 4 ఏళ్లుగా పట్టించుకోకపోవడంతో నేడు ప్రశ్నార్థకంగా మారింది. జగన్ రెడ్డికి కమీషన్ల మీద ఉన్న ధ్యాస ప్రాజెక్టు పూర్తిపై లేదు. ప్రాజెక్టును కట్టకపోగా, ఇలా నిర్వీర్యం చేయడాన్ని ఖండిస్తూ... పోలవరంపై జగన్ రెడ్డి నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టాలని టీడీపీ అధికారంలోకి రాగానే బహుళార్థసాధక ప్రాజెక్టు అయిన పోలవరం పూర్తిచేసి నదుల అనుసందానం ద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అంకితమవుతామని ఈ మహానాడు వేదిక ద్వారా తీర్మానం చేస్తున్నాం.



# ప్రతి ఎకరాకి నీరు ఎప్పటికి అందేను?

## సి) రాష్ట్రంలో 46,000 కి.మీ గుంతలమయమైన రోడ్లు

రహదారులు ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదపడతాయి. అటువంటి రోడ్ల పరిస్థితి జగన్ పాలనలో అధ్వాన్నంగా మారింది. గజానికో గుంత... అడుగుకో గొయ్యి అన్న విధంగా రోడ్ల దుస్థితి ఉంది. రోడ్లు నరకప్రాయంగా మారి ప్రయాణీకులు, వాహనాలు దెబ్బతింటున్నాయి. గత నాలుగేళ్లుగా రోడ్లు కనీస నిర్వహణ మరమ్మత్తులు లేక 2022లో 18,739 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. అనంత-అమరావతి ఎక్స్ ప్రెస్ హైవేకు భూసమీకరణ చేయలేదు. అలైన్ మెంట్ కుదించి వెనుకబడిన జిల్లాలకు అన్యాయం చేశారు.

### పక్క రాష్ట్రాల నాయకులు నవ్వుకుంటున్నారు

ఆంధ్రప్రదేశ్‌లో 80 కి.మీ. ప్రయాణం చేశాను. రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలను సైతం జగన్ రెడ్డి పట్టించుకోవడం లేదని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి మురళీధరన్ తెలిపారు. ఏపీలో రోడ్ల పరిస్థితి బాగోలేదని, అటు వెళ్లొద్దని పక్క రాష్ట్రాల మంత్రులు, ఎమ్మెల్యేలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు.

### కేంద్ర నిధులు ఖర్చు చేయని జగన్ రెడ్డి

కేంద్ర బడ్జెట్ 2022-23లో ఏపీ రూరల్ రోడ్డు ప్రాజెక్టు కింద ఏఐఐబీ నిధులు రూ.1,500 కేటాయిస్తే జగన్ రూ.655 కోట్లే ఖర్చు చేయడంతో 2023-24 బడ్జెట్ లో రూ.413 కోట్లకు తగ్గించింది. రోడ్ల పునర్నిర్మాణానికి 2022-23 బడ్జెట్ లో రూ.979 కోట్లు కేటాయిస్తే రూ.247 కోట్లకు తెగ్గోసింది. మండల కనెక్టివిటీ లింక్ రోడ్ల నిర్మాణానికి 2022-23 బడ్జెట్ లో రూ.884 కోట్లు కేటాయిస్తే కేవలం రూ.238 కోట్లు ఖర్చు చేశారు. అందుకని 2023-24 బడ్జెట్ లో రూ.209 కోట్లే కేటాయించారు. రోడ్లను నిర్లక్ష్యం చేశారు.

### రాష్ట్ర వాటా నిధులివ్వని ప్రభుత్వం

రాష్ట్రంలో 7,500 కి.మీ. మేర ఆర్ అండ్ బీ రహదారుల పునరుద్ధరణ పనులకు రూ.2,205 కోట్ల అంచనాల్లో బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి రూ.2వేల కోట్లు రుణంగా తీసుకున్నారు. పెట్రోల్, డీజిల్ పై రూపాయి చొప్పున వసూలు చేస్తున్న రహదారి అభివృద్ధి సెస్ ను బ్యాంక్ రుణానికి హామీగా పెట్టారు. రూ.205 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా చెల్లించాలన్న నిబంధనతో బ్యాంకు ప్రతి వారం రుణాన్ని విడుదల చేస్తూ రూ.1800 కోట్ల వరకు ఇచ్చింది. కాని రాష్ట్ర ప్రభుత్వం తన వాటా మాత్రం ఇవ్వకుండా చేతులెత్తేయడంలో బ్యాంక్ సైతం తన నిధులు విడుదల చేయని పరిస్థితి.

### సమీక్షలు, ప్రచార ఆర్భాటాలకే పరిమితం

(1) జూన్ నాటికి గుంతల్లేని రోడ్లు కనపడాలి మే 10, 2022న పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ సమీక్షలో జగన్ రెడ్డి

(2) జులై 15 నాటికి రోడ్లపై గోతులు ఉండవు 03.05.2022న రోడ్ల సమీక్షలో జగన్ రెడ్డి

(3) రెండు నెలల్లో రోడ్లపై గోతులు ఉండవు 07.05.2021న రోడ్ల సమీక్షలో జగన్ రెడ్డి

(4) శరవేగంతో రోడ్లపై గుంతలు లేకుండా చేయాలి 08.05.2020న రోడ్ల సమీక్షలో జగన్ రెడ్డి

(5) రోడ్లకు మహర్దశ రోడ్లపై గోతులు ఉండవు 05.11.2019న రోడ్ల సమీక్షలో జగన్ రెడ్డి



# ప్రతి ఎకరాకి నీరు ఎప్పటికి అందేను?

నాలుగేళ్ల నుంచి మూడు నెలలు రోడ్లపై గుంతలు లేకుండా చేస్తానని చెప్పడం తప్ప రాష్ట్రంలో ఏరోడ్డు బాగుచేయలేదు.

**టీడీపీ హయాంలో చేపట్టిన పనులు రద్దు చేసిన జగన్ రెడ్డి**

టీడీపీ హయాంలో పంచాయతీరాజ్ శాఖలో 25 వేల కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్ల నిర్మాణానికి రూ. 4,500 కోట్ల రుణాన్ని ఏఈబీ ద్వారా తీసుకొచ్చి దాదాపు రూ. 600 కోట్లవరకు ఖర్చు చేసింది. జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక, రాష్ట్ర వాటా చెల్లించాల్సి వస్తుందని ఆ పనులన్నింటినీ ఆపేయించింది. న్యూ డెవలప్ మెంట్ బ్యాంక్ (ఎన్ డీబీ) నుంచి గతంలో రోడ్ల నిర్మాణానికి రూ. 6,400కోట్ల రుణాన్ని టీడీపీ ప్రభుత్వం తీసుకువస్తే జగన్ రెడ్డి తాను తెచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. రాజధాని అమరావతికి రాయలసీమను అనుసంధానించేలా 25వేల కోట్లతో అనంతపురం-అమరావతి ఎక్స్ ప్రెస్ హైవే ను టీడీపీ హయాంలోనే ప్రతిపాదించారు. కాని జగన్ రెడ్డి నిర్వీర్యం చేశారు.

**రోడ్ సెస్ తో జగన్ రెడ్డి లూటీ:**

రోడ్ సెస్ పేరిట ప్రతి లీటరు పెట్రోలు, డీజిల్‌పై రూపాయి చొప్పున నెలకు రూ. 50 కోట్లు ఏటా రూ. 600 కోట్లు అంటే... ఈ నాలుగేళ్లల్లో రూ. 2,400 కోట్లు రోడ్ సెస్ రూపంలో జనం నుంచి వసూలు చేసింది. ఆ డబ్బులను రోడ్ల కోసం ఖర్చు చేసి ఉంటే ఈ దుస్థితి వచ్చేదే కాదు. ఈ సెస్సు ద్వారా వచ్చే నిధుల ఆధారంగా రూ. 2వేల కోట్ల రుణం తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

**ముందుకు రాని కాంట్రాక్టర్లు**

జె-ట్యాక్స్, బిల్లుల జాప్యానికి కాంట్రాక్టర్లు బెంబేలెత్తుతున్నారు. ఏపీలో రోడ్ కాంట్రాక్టు అంటే చేసేదిలేదని భీష్మించుకున్నారు. ఇప్పటికి ప్రభుత్వం 403 పనులకు గాను టెండర్లు పిలిస్తే మెజార్టీ పనులకు కాంట్రాక్టర్లు వెనుకంజ వేసారు.

**పనులు టీడీపీవి గొప్పలు జగన్ రెడ్డివా?**

జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క రహదారి తేలేదు. ఒక్క రోడ్డు కూడా పూర్తి చేయలేదు. టీడీపీ హయాంలో పూర్తిచేసినవాటికి జగన్ ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు గారు పట్టుబడి పూర్తి చేసిన దుర్గమ్మ ఫ్లైఓవర్ పనులు పూర్తవ్వగానే ప్రారంభించి ఆ పనిని తాము దిగ్విజయంగా పూర్తిచేసినట్లు జగన్ రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. బెంజి సర్కిల్ రెండో ఫ్లైఓవర్ ప్రతిపాదనలు టీడీపీ ప్రభుత్వమే చేపట్టి సాధించింది.

**తీర్మానం:-**

ప్రజల భద్రత ప్రభుత్వం బాధ్యత. రోడ్ల నిర్వహణ, నిర్మాణంలో వైసీపీ ప్రభుత్వం బాధ్యతారాహిత్యంతో వేలాదిమంది మృత్యువాత పడడం, క్షతగాత్రులవడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రహదారుల నిర్మాణం చేపట్టి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తామని ఈ మహానాడు ద్వారా తెలియజేస్తున్నాం.



చైతన్యరథం

# ప్రతి ఎకరాకి నీరు ఎప్పటికి అందేను?

## డి) అగ్గిపెట్టె ఇళ్లు - అప్పుల్లో పేదలు- సెంటు పట్టాలో రూ.7 వేల కోట్ల లూటీ

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. 28 లక్షల గృహాలు ప్రభుత్వమే నిర్మించి ఇస్తామని హామీ - 4 ఏళ్లలో 3.68 లక్షల గృహాలు 14.04.2023 నాటికి నిర్మించారు. ప్రభుత్వమే నిర్మించి ఇస్తానన్న హామీపై మాటతప్పి, మడమ తిప్పి మోసం చేశారు - లబ్దిదారులే స్వంతంగా నిర్మించుకో మని బలవంతం చేస్తూ పేదల్ని అప్పులపాలు చేస్తున్నారు. పట్టాలు రద్దు చేస్తామని బెదిరిస్తున్నారు. | 1. చంద్రన్న 5 ఏళ్ల పాలనలో 12.56 లక్షల గృహాలు నిర్మించారు.<br>ఎ) గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన గృహాలు 7,76,456<br>బి) పట్టణ ప్రాంతాల్లో నిర్మించినవి 2,62,216<br>సి) గతంలో ఆగిపోయిన వాటిని తిరిగి నిర్మాణం చేసిన గృహాలు 2,17,375<br>12,56,041 |
| 2. సెంటు పట్టాలో అగ్గిపెట్టెలాంటి ఇంటి నిర్మాణం - సెంటు పట్టా పేరుతో రూ.7 వేల కోట్లు లూటీ చేసిన జగన్‌రెడ్డి ముఠా. | 2. టీడీపీ ప్రభుత్వం 2 సెంట్లు పట్టా ఇచ్చింది - పేదలపై భారం పడకుండా షేర్‌వాల్ టెక్నాలజీతో మంచి గృహాలు ప్రభుత్వమే నిర్మించి ఇచ్చింది. |
| 3. గృహ నిర్మాణానికి జగన్‌రెడ్డి ప్రభుత్వ నిధులు సున్నా - కేంద్రం ఇచ్చే రూ.1.80 లక్షలతోనే లబ్దిదారుడు గృహం నిర్మించుకోవాలి - భారతీ సిమెంట్ ధర, ఇసుక, స్టీల్ ధరలు ఆకాశానికి పెంచారు - పేదల్ని అప్పుల పాలు చేస్తున్నారు. | 3. చంద్రన్న ప్రభుత్వం కేంద్ర నిధులకు అదనంగా ఒక్కొక్క లబ్ధిదారునికి కేంద్రం ఇచ్చేదానికి అదనంగా ఒక్కొక్క గృహ లబ్దిదారునికి గరిష్టంగా రూ.1.50 లక్షల సాయం అందించడమైంది - కనుక పెరిగిన ధరలకనుగుణంగా జగన్‌రెడ్డి ప్రభుత్వం రూ.2 లక్షలు అదనంగా అందించాలని టీడీపీ డిమాండ్. |
| 4. సెంటు పట్టా పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర పేదల అసైన్‌మెంట్ భూములు 18 వేల ఎకరాలకు పైగా బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు. | 4. భూమి కొనుగోలు పథకం క్రింద 5 వేల ఎకరాలు పట్టా భూములు కొని చంద్రన్న దళిత, బలహీనవర్గాలకు ఇచ్చారు. అసైన్‌మెంట్ భూములకు కూడా రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించారు. |
| 5. ఓటీయస్ పేరుతో వేల కోట్లు బలవంతపు వసూళ్లు చేశారు - టీడీపీ ప్రభుత్వం నిర్మించిన 2.62 లక్షల టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు స్వాధీనం చేయలేదు - జగన్‌రెడ్డి తండ్రి పాలనలో 14 లక్షల ఇళ్లు నిర్మించకుండానే నిర్మించినట్టు రికార్డులు సృష్టించి రూ.4 వేల కోట్లు లూటీ చేశారు - జగనన్న ఇళ్ల స్కీమ్ కూడా భారీ స్కామ్ కోసమే. | 5. టీడీపీ ఆవిర్భావానికి ముందునాటి ప్రభుత్వాలు ఇంటి నిర్మాణానికి 4 తడికెలు, 6 ఎదురుబొంగులు, 20 తాటాకులు ఇచ్చి గుడిసెలు వేయించేవారు - టీడీపీ వచ్చిన తరువాతే పక్కా ఇళ్ల నిర్మాణం ప్రారంభమయ్యింది. అగ్గిపెట్టెల ఇళ్ళ స్థానంలో నివాసయోగ్యమైన, దృఢమైన, గేటెడ్ కమ్యూనిటీని తలపించే ఇళ్ళను చంద్రన్న నిర్మించారు - పేదలకు ఒక మంచి ఆస్తిని కల్పించడమైంది. |

తీర్మానం:-

ప్రతి పేదవాడి సొంతింటి కల నిజం చేయడమే తెలుగుదేశం పార్టీ విధానం. కాంక్రీట్ శ్లాబ్‌తో దేశంలోనే మొట్టమొదటిసారిగా పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టాం. టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను పేదలకు వెంటనే ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని టీడీపీ డిమాండ్ చేస్తున్నది. అధికారంలోకి రాగానే హౌసింగ్ ఫర్ ఆల్ అనే విధానంతో పనిచేస్తామని ఈ మహానాడు ద్వారా తీర్మానం చేస్తున్నాం.



చైతన్యరథం

# కుందూనది, ఖాదర్ పల్లె చెరువులకు నీరు

## పరిశీలనకు నారా లోకేష్ హామీ

కుందూనది నుంచి ఖాదర్ పల్లె చెరువులకు నీరందించే అవకాశాలను పరిశీలించి, ఇక్కడి రైతులకు నీరందించేలా చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శు క్రవారం మైదుకూరు నియోజకవర్గం ఖాదర్ పల్లె గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. కెసి కెనాల్ చాపాడు మెయిన్ చానల్ నెం.1 ఆయకట్టు చివరలో చాపాడు, ఖాదర్ పల్లె గ్రామపొలాలు ఉన్నాయి. చానల్ -1 అడ్డకాల్వ నుంచి వెళ్లే చెరువు కింద ఖాదర్ పల్లె కు చెందిన 1200ఎకరాల పొలాలు ఉన్నాయి. కాల్వ ఆధునీకరణ పనులు చేపట్టకపోవడంతో చెరువుకు నీరందక ఇబ్బంది పడుతున్నాం. దీనివల్ల ఆయకట్టు చివరి భూముల రైతులు సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నీటికయ్యలు తీసుకొని నిల్వ చేసుకోవాల్సి వస్తోంది. మా గ్రామానికి సమీపంలో ఉన్న కుందూనది నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులకు నీరందించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు.



రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గత నాలుగేళ్లలో రాయలసీమలో ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో సీమ ప్రాజెక్టుల కోసం రూ.11వేల కోట్లు ఖర్చుచేస్తే, గత నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం ఖర్చుపెట్టింది కేవలం రూ.2.700 కోట్లు మాత్రమే. కుందూనది పక్కనే ఉన్నా ఖాదర్ పల్లి గ్రామరైతులు సాగునీటి ఇబ్బంది ఎదర్కోవడం దురదృష్టకరమని లోకేష్ పేర్కొన్నారు.



# నాగులపల్లి రహదారి విస్తరణ చేపడతాం

## నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నాగులాపల్లి రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం మైదుకూరు నియోజకవర్గం నాగులపల్లె గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మైదుకూరు వయా పొద్దుటూరు రోడ్డు నుంచి నాగులపల్లె వెళ్లే రహదారి 3 కి.మీ. అధ్వాన్నంగా తయారైంది. ఈ రహదారిలో ఉన్న నాగులపల్లె, ఖాదర్ పల్లె గ్రామాల్లో 4వేల జనాభా ఉన్నాం. ఈ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదు. ఈ రోడ్డుని డబుల్ రోడ్డుగా విస్తరించి మా ఇబ్బందులను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇదివరకెన్నడూ లేనివిధంగా రోడ్లు దారుణంగా తయారయ్యాయి. ముఖ్యమంత్రి ఆయన సామంతరాజులకు దాచుకోవడం, దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ రోడ్లపై లేదు. గ్రామీణ ప్రాంతాల్లో నిలువెత్తు గోతులు దర్శనమిస్తున్నా తట్టమట్టి పోసే దిక్కులేదు. దివాలాకోరు పాలన చూసి టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రాని పరిస్థితి నెలకొంది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కి.మీ సిసి రోడ్లు, లింకురోడ్లు నిర్మించామని లోకేష్ చెప్పారు.

# దళితుల భూములను కబ్జా చెరనుంచి విడిపిస్తాం

## నారా లోకేష్ హామీ

టీడీపి అధికారంలోకి వచ్చాక చియ్యపాడు దళితులకు చెందిన భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకొని సొంతదారులకు అప్పగిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం మైదుకూరు నియోజకవర్గం చియ్యపాడు గ్రామ దళితులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా కాలనీలో సుమారు 250 కుటుంబాలున్నాయి. తరతరాలుగా మేం ఇమాందార్లు, మేటిదార్లుగా పనిచేస్తున్నాం. మాకు చెందిన భూములు కొందరు అధికారపార్టీ వారి ఆక్రమణలో ఉన్నాయి. దొంగతనంగా ఆ భూములకు పట్టాదారు పుస్తకాలు తెచ్చుకుని అనుభవిస్తున్నారు. సర్వే నంబర్ 598, 600, 10.20, 6.80 ల్లో మా భూములు కొన్ని ఉన్నాయి. వాటిని మేం పంచుకోలేక, నీరులేక పంటలు వేయలేకపోవడంతో భూములు బీడుగా మారాయి. భూములను బాగుచేసుకునేందుకు కలెక్టర్లు, అధికారులు మాకు పాసు పుస్తకాలు ఇవ్వడం లేదు. సర్వే నంబర్లు 598, 600ఎం.2.0 భూముల్లో కొంత మంది పోలీసులను అడ్డుపెట్టి ప్లాట్లు వేసుకున్నారు. కలెక్టర్, ఇతర అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదు. కలెక్టర్ మా భూమిని ప్రభుత్వ భూమి అని, ఇళ్ల పట్టాలు ఇస్తామని చెబుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా భూములను మాకు ఇప్పించి న్యాయం చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి వారిపైనే ఉక్కుపాదం మోపుతూ తీవ్ర అణచివేత చర్యలకు పాల్పడుతున్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక దళితులకు చెందిన 12వేల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కున్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా గత నాలుగేళ్లలో దళితుల వద్ద ఉన్న భూమి విస్తీర్ణం తగ్గిపోయింది. ఎస్సీలకు చెందాల్సిన సబ్ ప్లాన్ నిధులు రూ.28.147కోట్లు దారిమళ్లించారు. దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలు రద్దు చేశాడు. వైసీపీ పాలనలో దళితుల ప్రాణాలకు, ఆస్తులకు, భూములకు రక్షణ కరువైందని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

# అన్నిరకాల పంటలకు గిట్టుబాటు ధరలు

## నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే అన్నిరకాల పంటలకు గిట్టుబటు ధర కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం మైదుకూరు నియోజకవర్గం విశ్వనాథపురం గ్రామ రైతులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామ పొలాలకు కెసి కెనాల్ ద్వారా సాగునీరు అందుతోంది. వరి, పసుపు, శనగ పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నాం. పసుపుపంట వేయడానికి ఎకరాకు రూ.1.30లక్షలు ఖర్చవుతోంది. అయితే గత కొంతకాలంగా పసుపుకు గిట్టుబాటు ధర రావడంలేదు. గతంలో క్వింటాలుకు రూ.8500 వరకు ధర లభించేది. వైసిపి ప్రభుత్వం అధకారంలోకి వచ్చాక క్వింటాకు రూ.5.500 కి మించి ధర లభించడం లేదు. గత మూడేళ్లుగా పసుపు కొనుగోలు కేంద్రాలు పెట్టడం లేదు. పంటను అమ్ముకోవడానికి మేము కడప, దుగ్గిరాల లేదా మహారాష్ట్రలోని శాంగ్లీ మార్కెట్ కు వెళ్లాల్సి వస్తోంది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా ప్రాంతంలో శాశ్వత పసుపు మార్కెట్ ఏర్పాటుచేసి, మద్దతు ధర కల్పించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వ్యవసాయరంగం పూర్తిగా నిర్వీర్యమైంది. ఎన్నికల సమయంలో రూ.3.500 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తానన్న ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రావడం లేదు. జగన్ నిర్వాకం కారణంగా ఏపి రైతుల్లో అప్పుల్లో దేశం మొత్తమ్మీద మొదటిస్థానంలో ఉన్నారు.



విశ్వనాథపురంలో పసుపు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేస్తాం. ఇక్కడ పంటనుబట్టి శాశ్వత మార్కెట్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యత టిడిపిదే

(మొదటి పేజి తరువాయి)

తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకెళ్లాం. దాని పలితమే నేడు తెలంగాణ ఐటీలో నెం.1 స్థానంలో వున్నదని చెప్పారు. సంపద సృష్టించి ఆ సంపదను సంక్షేమం రూపంలో ప్రజలకు పంచిన పార్టీ తెలుగుదేశం పార్టీయేనన్నారు. విభజన సమయంలో రెండు రాష్ట్రాల ప్రజలు ఆనందంగా ఉండాలని సమన్యాయం చేయాలని టీడీపీ పోరాడింది. నాడు 16 వేల కోట్ల లోటు బడ్జెట్, విభజన వల్ల వచ్చిన రూ. 1 లక్షా 10 కోట్ల రూపాయలు అప్పు, 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరతతో పాలన ప్రారంభించాం. విభజన గాయాలు మర్చిపోయి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకునేందుకు నవ నిర్మాణ దీక్ష సంకల్పం తీసుకున్నాం. ఏపీని సన్ రైజ్ రాష్ట్రంగా తీర్చిదిద్దాం అని చంద్రబాబు వివరించారు. ప్రతిఏటా జూన్ 2రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జరిపాం. కానీ నేడు కనీసం రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు చెప్పలేని దుస్థితిలో సీఎం ఉన్నారన్నారు. పోలవరం, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరు ఇవ్వొచ్చు. పోలవరం 72 శాతం పూర్తి చేశాం. సాగునీటి ప్రాజెక్టులకు రూ. 64 వేల కోట్లు ఖర్చు చేశాం. వ్యవసాయంతో పాటు సమానంగా పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేశాం అని చంద్రబాబు వెల్లడించారు. సమస్యలు, సవాళ్లు అధిగమించి విజన్ 2029 తయారు చేశాం. ఏపీ నెం. 1గా ఉండాలని విజన్రూపొందించాం. శివరామకృష్ణన్ కమిటీ సూచన మేరకు అన్ని ప్రాంతాలకు సమానదూరంలో రాజధాని అమరావతికి రూపకల్పన చేశామన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు రాజధానికి స్వచ్ఛందంగా ఇచ్చారని చెప్పారు. నాడు టీడీపీ ప్రభుత్వ కృషితో అమరావతికి 139 సంస్థలు వచ్చాయి. 50 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆ ఒప్పందాలు కొనసాగి ఉంటే 30 లక్షల మందికి ఉపాధి లభించేది. రాజధానిలోని మిగులు భూమి విలువ పెరిగి ప్రభుత్వానికి సుమారు రూ. 2 లక్షల కోట్ల ఆదాయం వచ్చేదన్నారు. అమరావతే రాజధాని అని అసెంబ్లీ సాక్షిగా వైసీపీ అంగీకరించింది. విజయవాడ గుంటూరు మధ్యలో రాజధాని ఉండాలని 30 వేల ఎకరాలుండాలని చెప్పారు. కానీ మాట మార్చి 3 రాజధానుల పేరుతో 3 ముక్కలాటలాడుతున్నారు. 9 ఏళ్లయినా రాష్ట్రానికి రాజధాని ఏదో తెలియని పరిస్థితి. భూములిచ్చిన రైతులు 1200 రోజుల నుంచి తిండి తిప్పలు మాని రోడ్లపై ఉద్యమం చేయాల్సి రావటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టి సీమ ద్వారా కృష్ణ డెల్టాకి నీళ్ళిచ్చాం. ప్రతి వారం సోమవారం పేరుతో పోలవరం పనులు



పరుగులు పెట్టించి 72 శాతం పూర్తి చేశాం అని చంద్రబాబు వెల్లడించారు. కానీ జగన్ కేంద్రం చెప్పినా వినకుండా రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టుని రివర్స్ లో పెట్టారన్నారు. వరదలు వచ్చి డయాఫ్రంవాల్, కాఫర్ డ్యాంలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే డయాఫ్రంవాల్ దెబ్బతిన్నదని హైదరాబాద్ ఐఐటీ నివేదిక ఇచ్చిందని చెప్పారు. పోలవరం ఎత్తు 41.51 మీటర్లు నిర్మిస్తే ఎలా? 45 మీటర్లు నిర్మిస్తేనే సుమారు 170 టీఎంసీ నీళ్ల నిల్వచేసే అవకాశం వుంటుంది. హైడల్ విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని వివరించారు. సిగ్గులేకుండా పోలవరం ఫేజ్ 1 - 2025 నాటికి పూర్తి చేస్తామని చెబుతున్నారు. అదే టీడీపీ అధికారంలోకి ఉంటే 2020 జూన్ కే పూర్తయ్యేదని చంద్రబాబు తెలిపారు. ఇప్పుడు ఎన్ని ఏళ్లు పడుతుందో తెలియని దుస్థితి. దీనికి సమాధానం ఎవరు చెప్పాలి? పోలవరాన్ని నాశనం చేసి రాష్ట్ర ప్రగతిని అడ్డుకున్నారన్నారు. ప్రపంచమంతా తిరిగి పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ లో వరుసగా నెం. 1 స్థానంలో నిలిచాం. రూ. 16 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి 5.13 లక్షల ఉద్యోగాలు కల్పించాం. నేడు ఎస్డీపిలో 10 వ స్థానంలో ఉన్నాం. ఏపీ ఐటీ ఎగుమతులు కేవలం 0.2శాతం మాత్రమే. మద్యం, గంజాయి మాఫియా విచ్చలవిడిగా చెలరేగిపోతోంది. యువత నిర్వీర్యమవుతోందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. నాడు విశాఖ ఐటీ హబ్ గా ఉంటే నేడు గంజాయి డెన్ గా మారింది. నాడు సంక్షేమానికి పెద్దపీట వేశాం. ఉద్యోగులకు 43 శాతం ఫిట్ మెంట్ ఇచ్చాం. తెలగాంణలో రైతులకు లక్ష రుణమాఫీ చేస్తే ఏపీలో రూ. 1.50 లక్షలు రుణమాఫీ చేశాం. ఆదరణ, అన్న క్యాంటీన్, పెళ్లికానుకలు, స్టడీ సర్కిల్స్, రంజాన్ తోఫా, అంబేద్కర్ విదేశీ విద్య ఎన్టీఆర్ విద్యోన్నతి, నిరుద్యోగ భృతి వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం. 3 ఏళ్లలోసంక్షేమం కోసం రూ. 2 లక్షల కోట్లు ఖర్చు పెట్టాం.

సంక్షేమానికి పుట్టినిల్లు టీడీపీ. సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసి ఆదాయం పెంచాం అని చంద్రబాబు వివరించారు. 2014-19 రాష్ట్రంలో 10.8 శాతం గ్రోత్ రేటు సాధించాం, ఇది దేశంలో ఒక రికార్డ్ , దాన్ని ఇప్పటివరకు వరకూ ఎవరూ బ్రేక్ చేయలేరన్నారు. వ్యవసాయ రంగంలో 11 శాతం వృద్ధి సాధించాం. నేడు రాష్ట్రం దిగజారిపోవడానికి ఎవరు కారణం? విజయనగరంలో గిరిజన విశ్వవిద్యాలయం, విశాఖ పట్నంలో ఐఐఎం, పెట్రోలియం యూనివర్సిటీ, తాడేపల్లి గూడెం ఎన్ఐటి ఏర్పాటు చేశామని చెప్పారు. విజయవాడ ఎన్ఐడి (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్), మంగళగిరి లో ఎయిమ్స్ తెచ్చి పూర్తి చేశాం. నెల్లూరులో ఐఐటిఎం (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్మెంట్, తిరుపతిలో ఇండయన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఆర్), ఐఐటి తెచ్చాం. శ్రీకాకుళం, ఒంగోలు, కర్నూలులలో ఐఐఐటిలు పెట్టామని తెలిపారు. అమరావతి, అనంతపూర్ హైవేని ప్లానింగ్ మార్చి పులివెందులకు వెళ్లేలా చేసి భ్రష్టు పట్టించారు. రాష్ట్రంలోని రోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయన్నారు. టీడీపీ హయాంలో 24వేల కి.మీ సీసీ రోడ్లు వేశాం, మరుగుదోడ్లు నిర్మించాం, ఎల్ ఈడీ బల్బులు వేశాం, కానీ నేడు గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని చెప్పారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్న వ్యక్తి కేసుల మాఫీకి తాకట్టు పెట్టారు. కేసులు లాలూచీ చేసేందుకు రాజ్యసభ సీట్లు అమ్ముకుని విభజన హామీలపై కేంద్రాన్ని ప్రశ్నించకుండా రాష్ట్రానికి అన్యాయం చేశారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజన్, కడప స్టీల్ ప్లాంట్, విశాఖ మెట్రో రైల్ , వైజాగ్ చైన్నై కారిడార్ వీటి గురించి కనీసం మాట్లాడటం లేదు. 9 ఏళ్లైనా విభజన చట్టంలోని హామీలు పరిష్కారం కాలేదన్నారు. 2019లో ఏపీ ఆదాయం రూ. 66,786 కోట్లు తెలంగాణ ఆదాయం రూ.69, 620 కోట్లు. నేడు ఏపీ ఆదాయం రూ. 94,916 కోట్లు, తెలంగాణ ఆదాయం రూ. 1,32,175 కోట్లకు పెరిగింది. అంటే రూ. 37, 259 కోట్లు ఏపీకంటే ఎక్కువ పెరిగింది దీనికి కారణం ఎవరు? అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో అప్పులు, అవినీతి, విధ్వసం తప్ప అభివృద్ధి లేదు. రాష్ట్రాని రూ. 10 లక్షలజీతాలు అడిగితే ఉద్యోగులపై అక్రమ కేసులు పెడుతున్నారు. వైసీపీ నేతలు ఇసుక, మద్యం, మైనింగ్ మాఫియాతో వేల కోట్లు దోచుంకుంటున్నారు. కోట్ల అప్పుల్లో ముంచారు అని ఆరోపించారు. జగన్ కి , వైసీపీ నేతలకు డబ్బు వ్యసనంగా మారిపోయింది. రాష్ట్రంలో పరిస్థితి చూస్తే బాధేస్తుందన్నారు.

# రైతులకు నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటాం

## నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చాక రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామనై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం మైదుకూరు నియోజకవర్గం సీతారాంపురం రైతులు యువనేత లోకేష్ ను కలసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా గ్రామపొలాలకు కుందూనది నుంచి సాగునీరు అందుతోంది. కుందూనది విస్తరణ పేరుతో ప్రభుత్వం ఒక ప్రముఖ సంస్థకు కాంట్రాక్ట్ ఇవ్వగా, కొందరు స్థానిక వైసిపి నేతలు సబ్ కాంట్రాక్ట్ చేస్తున్నారు. స్థానిక నేతలు నదివెంట ఉన్న మట్టి, ఇసుకను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. నది వెంట ఉన్న రైతుల విద్యుత్ మోటార్లు, పైప్ లైన్లు, ఇతర సామగ్రిని ధ్వంసం చేస్తున్నారు. దీనిపై కలెక్టర్, ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదు. గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు కొనసాగుతున్నప్పటికీ మట్టి, ఇసుక తవ్వకాలు ఆపడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ రైతులకు న్యాయం చేయండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్య మంత్రి జగన్ అండ్ కో కు ఇసుక, మట్టి అమ్మకాలపై ఉన్న శ్రద్ధ ప్రాజెక్టులపై లేదు. గత నాలుగేళ్లలో బినామీ సంస్థను అడ్డంపెట్టుకొని ఇసుకద్వారా జగన్ రూ.10వేల కోట్ల రూపాయలు దోచుకున్నారు. జగన్ మోహన్ రెడ్డి ధనదాహం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 61మంది అమాయకులు బలయ్యారు. రైతుల పక్షాన నిలవాల్సిన అధికారులు వైసిపి తొత్తులుగా మారడం దురదృష్టకరం. తెలుగుదేశం పార్టీ సీతారాంపురం రైతులకు అండగా నిలుస్తుందని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# దొంగ చేతికి తాళాలు ఇచ్చారు.. ఏం జరిగింది?

(మొదటి పేజీ తరువాయి)

దోచుకుంటారు. ప్రొద్దుటూరు ప్రశాంతంగా ఉండాలి అంటే టిడిపి జెండా ఎగరాలి అని లోకేష్ పిలుపునిచ్చారు. వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రొద్దుటూరులో వ్యాపారస్తులు కప్పం కట్టలేక ఇబ్బంది పడుతున్నారు. మరో పక్క చెత్త పన్ను, బోర్డు పన్ను, కరెంట్ బిల్లులు పేరుతో భారీగా జే ట్యాక్స్ కడుతున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ పెంచిన అడ్డగోలు పన్నులు తగ్గిస్తాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొచ్చాం. ఇప్పుడు కాస్ట్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొచ్చి వ్యాపారాలు తక్కువ ఖర్చుతో నిర్వహించే విధంగా ప్రోత్సహిస్తాం. వెయ్యి రెండు వేల నోట్లు రద్దు చెయ్యాలని చెప్పిన ఏకైక నాయకుడు చంద్రబాబు గారు. దొంగబ్బాయ్ ఉన్నంత వరకూ దొంగ నోట్లు ఉంటాయి. బాబు గారు వచ్చిన వెంటనే అక్రమార్కులు ఆటోమేటిక్ గా కంట్రోల్ అవుతారు అని లోకేష్ చెప్పారు. బాబు అంటే బ్రాండ్. జగన్ అంటే జైలు. టిడిపి హయాంలో 6లక్షల ఉద్యోగాలు కల్పించాం అని వైసిపి ప్రభుత్వమే ఒప్పుకుంది. ఇప్పుడు కోడి గుడ్డు మంత్రి రాష్ట్ర పరువు తీస్తున్నాడు. జగన్ వేధింపుల వలన అన్ని కంపెనీలు ఇతర రాష్ట్రాలకు పారిపోతున్నాయి. టిడిపి హయాంలో అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించాం. రాయలసీమను ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ హబ్ గా మార్చాం. విశాఖకు ఐటి కంపెనీలు తీసుకొచ్చాం. జగన్ వేదింపులు, జే ట్యాక్స్ కట్టలేక కంపెనీలు అన్ని ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయి. అమర్ రాజా, ఫాక్స్ కాన్, రిలయన్స్ లాంటి సంస్థలు వేరే రాష్ట్రాలకు వెళ్లి పోయాయని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

### జగన్ విధానాలు విద్యార్థుల పాలిట శాపం

జగన్ వచ్చిన తరువాత విద్యా వ్యవస్థను నాశనం చేశాడని లోకేష్ ఆరోపించారు. టీచర్లను మద్యం దుకాణాల ముందు నిలబెట్టి సెక్యూరిటీ గార్డుల్లా ట్రీట్ చేశారు. ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని భ్రష్టు పట్టించాడు. విద్యా దీవెన, వసతి దీవెన అనే చెత్త కార్యక్రమాలు తీసుకొచ్చాడు. డబ్బులు పడక, సర్టిఫికేట్లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జగన్ కొత్త విధానాలు తల్లిదండ్రులు, విద్యార్థుల పాలిట శాపంగా మారాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తాం. కేజీ టూ పీజీ వరకూ పాఠ్యాంశాలు పూర్తిగా మారుస్తాం. విద్య పూర్తి చేసే సరికి ఉద్యోగాలు చెయ్యడానికి సిద్ధంగా ఉండేలా విద్యార్థులను తీర్చిదిద్దుతాం.విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాం. టీచర్లపై ఎటువంటి వేధింపులు ఉండవు. యాప్ ల పేరుతో పెట్టిన భారం లేకుండా చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత టీచర్లు కేవలం పాఠాలు చెప్పే పని తప్ప ఇతర పనులతో వేధింపులు ఉండవని లోకేష్ హామీ ఇచ్చారు.



### న్యాయవిభాగానికి మేం నిధులిస్తే ఆపేశారు

టిడిపి హయాంలో న్యాయ విభాగానికి నిధులు కేటాయించి కొత్త భవనాలు, లైబ్రరీలు కట్టించడానికి పనులు ప్రారంభించాం. ఈ ప్రభుత్వం ఆ పనులు నిలిపివేసిందని లోకేష్ చెప్పారు. నేను సాక్షిపై పరువు నష్టం దావా కేసు వేసాను. అందులో భాగంగా వైజాగ్ కోర్టుకు వెళ్ళినప్పుడు కోర్టుల్లో ఎంత దారుణమైన పరిస్థితి ఉందో అర్థమైంది. ఆ రోజే నిర్ణయించుకున్నా, న్యాయ వ్యవస్థకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అడ్వకేట్ల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తెస్తాం. మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తాం. కొత్త భవనాలు, జూనియర్ లాయర్ల కోసం కోర్టులోనే లైబ్రరీ, ఇతర మౌలిక వసతులు కల్పిస్తాం. అడ్వకేట్లకు ప్రత్యేక ఇన్సూరెన్స్ స్కీం తీసుకురావడం పై చర్చించి నిర్ణయం తీసుకుంటాం. అడ్వకేట్లకు నాణ్యమైన ఇళ్లు కట్టించి ఇస్తాం. ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. టిడిపి హయాంలో తీసుకొచ్చిన ఫైబర్ గ్రిడ్ ని జగన్ చంపేశాడు. తక్కువ ధరకే హైస్పీడ్ ఇంటర్నెట్ అందిస్తే ప్రజలకు మేలు, వర్క్ ఫ్రం హోమ్ చేసుకోవచ్చు అని చంద్రబాబు ఫైబర్ గ్రిడ్ డిజైన్ చేశారు. ఫైబర్ గ్రిడ్ పథకాన్ని చంపడానికి నాపై అనేక ఆరోపణలు చేశారు. ఫైబర్ గ్రిడ్ దగ్గర నుండి స్కిల్ డెవలప్మెంట్ వరకూ అనేక ఆరోపణలు చేశారు. ఒక్కటి కూడా నిరుపించలేకపోయారు. ఎవరూ అడగకపోయినా ఆస్తులు ప్రకటించిన కుటుంబం మాది. మాకు జగన్ లా దోచుకొని జైలుకి వెళ్ళాలి అనే ఆశ లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చౌకగా హై స్పీడ్ ఇంటర్నెట్ అందిస్తామని హామీ ఇచ్చారు.

### పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేస్తాం

పర్యాటక రంగం లో ఏపికి అనేక అద్భుత అవకాశాలు ఉన్నాయని లోకేష్ వెల్లడించారు. ఎకో టూరిజం ఏర్పాటు ద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా తీర ప్రాంతాన్ని, ఏకో టూరిజం, టైగర్ ఎకో టూరిజం అభివృద్ధి చేస్తాం. ధనవంతులకు, పేదలకు మధ్య వ్యత్యాసం బాగా పెరిగిపోయింది. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి ఆ వ్యత్యాసాన్ని తగ్గిస్తామని చెప్పారు.

### ముఖాముఖి సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలు

కొత్తపల్లి విడిది కేంద్రం వద్ద వివిధ రంగాల నిపుణులతో నిర్వహించిన సమావేశంలో పలువురు తమ అభిప్రాయాలను తెలియజేశారు. అడ్వకేట్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ కోర్టుల్లో మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నాం. కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు. ఐటి ఉద్యోగి కొండయ్య మాట్లాడుతూ జగన్ పాలనలో ఒక్క ఐటి కంపెనీ కూడా రాకపోవడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. నవీన్ మాట్లాడుతూ కడపలో పర్యాటక రంగాన్ని జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని చెప్పారు. అడ్వకేట్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అడ్వకేట్ల కు హెల్త్ స్కీం అనేది లేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. మరో అడ్వకేట్ ప్రకాష్ మాట్లాడుతూ ఇంటి స్థలాలు, ఇళ్లు లేక అడ్వకేట్లు ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. విద్యార్థి శ్రీనివాస్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఎత్తేసారు, ఉపాధ్యాయులను ప్రభుత్వం వేధిస్తుంది. ప్రభుత్వ విధానాల వలన నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. వ్యాపారి రాము మాట్లాడుతూ ప్రొద్దుటూరులో వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నాం. దొంగ నోట్లు ఎక్కువుగా చలామణీ అవుతున్నాయని అన్నారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక ఏపి ఫైబర్ ను నాశనం చేశారు. టిడిపి హయాంలో 10 లక్షల కనెక్షన్లు ఉంటే ఇప్పుడు కేవలం 4 లక్షల కనెక్షన్లు మాత్రమే ఉన్నాయన్నారు. అడ్వకేట్ క్లర్క్ వరదరాజులు మాట్లాడుతూ పేద అడ్వకేట్లు, అడ్వకేట్ గుమాస్తాలను ఆదుకోవడానికి ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చెయ్యాలని కోరారు.



# టిటిడిపి మహిళా రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గం నియామకం

**- ఉత్తర్వులు జారీ చేసిన టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్.**

**- 36 మందితో జాబితా విడుదల.**

తెలంగాణ తెలుగుదేశం పార్టీ – తెలుగు మహిళా రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆ విభాగం అధ్యక్షురాలు భవనం షకీలా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రకటించారు. ఈ మేరకు 36 మందితో కూడిన రాష్ట్ర మహిళా కమిటీ కార్యవర్గం నియామక ఉత్తర్వులను జారీ చేశారు.

**ఉపాధ్యక్షులు.**

1. కానూరి జయశ్రీ (సికింద్రాబాద్ పార్లమెంట్)
2. పోట్రూ సరస్వతి (ఖమ్మం పార్లమెంట్)
3. సూర్యదేవర ఝాన్సీ (సికింద్రాబాద్ పార్లమెంట్)
4. చలసాని ఝాన్సీ ( ఖమ్మం పార్లమెంట్)
5. పూతి కృష్ణవేణి రెడ్డి ( మల్కాజ్‌గిరి పార్లమెంట్)
6. అనసూయ నాయక్ ( కరీంనగర్ పార్లమెంట్)
7. గుల్లపల్లి లావణ్య (ఆదిలాబాద్)

**ప్రధాన కార్యదర్శులు.**

1. దాసరి మాల్యావతి ( సికింద్రాబాద్ పార్లమెంట్)
2. తల్లికోట ఆశాబిందు ( మల్కాజ్‌గిరి పార్లమెంట్)
3. నందిమల్ల శారద (నాగర్ కర్నూలు పార్లమెంట్)
4. దూడల నిర్మల గౌడ్ ( మల్కాజ్‌గిరి పార్లమెంట్)
5. షరీఫా (పెద్ద పల్లి పార్లమెంట్)
6. ఆరేం వరలక్ష్మీ (ఖమ్మం పార్లమెంట్)
7.నూజెట్టి వాణి ( కరీంనగర్ పార్లమెంట్)
8. మంకు ఇందిర (భువనగిరి పార్లమెంటు)

**అధికార ప్రతినిధులు.**

1. తలారి సావిత్రి (మహబూబ్‌నగర్ పార్లమెంట్)
2. యాంద్ర కల్పన (చేవెళ్ల పార్లమెంట్)
3. మాచెర్ల ప్రతిభ (మల్కాజ్‌గిరి పార్లమెంట్)
4. సుజాత సంధ్యపోగు (చేవెళ్ల పార్లమెంట్)
5. రాజ రాజేశ్వరీ ( ఖమ్మం పార్లమెంట్)
6. రామచంద్రమ్మ (మహబూబాబాద్)

**కార్య నిర్వాహక కార్యదర్శులు.**

1. సిద్ధాంతం అనురాధ (మల్కాజ్‌గిరి పార్లమెంట్)
2. కాకరాల శశిరేఖ (సికింద్రాబాద్ పార్లమెంట్)
3. పసునూరి సీతమ్మ (మహబూబాబాద్ పార్లమెంట్)
4. తగిరిస లలిత చౌదరీ (మల్కాజ్‌గిరి పార్లమెంట్)
5. మేడిపల్లి రాణి (ఖమ్మం పార్లమెంట్)
6.కూరపాటి వసుంధర (భువనగిరి పార్లమెంట్)

**కార్యాలయ కార్యదర్శి.**

1.ఉప్పల శాంత (హైదరాబాద్)

**కార్యదర్శులు.**

1. అన్నమ్మ (సికింద్రాబాద్ పార్లమెంట్)
2. హేమలత ( సికింద్రాబాద్ పార్లమెంట్)
3. సీలం రత్నం ( ఖమ్మం పార్లమెంట్)
4. విజయానంద కుమారి (ఖమ్మం పార్లమెంట్)
5. అల్లం శివమణి(కరీంనగర్ పార్లమెంట్)
6. మొగుడాల పార్వతమ్మ (భువనగిరి పార్లమెంట్)
7.మాధవి యాదవ్ (సికింద్రాబాద్ పార్లమెంటు)
8.వట్టినేని సురేఖ(సికింద్రాబాద్ పార్లమెంట్)

# తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా అమరులకు నివాళులర్పించిన రాజన్న

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా మహంకాళి రాజన్న అధ్వర్యంలో టవర్ సర్కిల్ లో జాతీయ జండా ఎగురవేసి అమరులను స్మరించుకుని అమరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ ఎన్నో ఆశలతో 1200 మంది యువకుల విద్యార్థుల ప్రాణ త్యాగాలతో .సబ్బండ వర్ణాల ఒత్తిడితో ఇదే రోజున తెలంగాణ సాధించుకున్న తెలంగాణ ఆశయాలు నెరవేరలేదు ఉద్యమ ద్రోహులు మాత్రమే అందలం ఎక్కారు. అభివృద్ధి జరగలేదు సరికదా రాష్ట్రంలో ఆస్తులు మాత్రం కెసిఆర్ పాలనలో అమ్మటం జరిగింది. యువతకు ఉద్యోగాలు రాలే నిరుద్యోగులకు కనీసం ఇస్తానన్న నిరుద్యోగ భృతి కూడా రాలే బి ఆర్ యస్ ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న కెసిఆర్ ప్రభుత్వం రైతులు పండించిన పంట ను కూడా 4 నెలలు గా కొనుగోలు చేయని పరిస్థితి లో బి ఆర్ యస్ ప్రభుత్వం వుంది .కనీసం పెన్షన్లు కూడా నెల మొదటి వారంలో ఇవ్వడం లేదు .డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చిన సందర్భం లేదు ఎంత సేపు కమీషన్లు ఓట్లు నోట్లు సీట్లు ఇదే తప్ప వేరే ఆలోచన లేదు దొరగారి పాలనలో .రైతులకు రైతు బంద్ ఇస్తున్నాం అని గొప్పగా చెప్పుకొనే కెసిఆర్ సారు రైతుకు అన్ని సబ్సిడీలు బంధు చేసి ఇస్తున్నారు కెసిఆర్ సారు ఇక దళిత బంధు విషయానికి వస్తే 40 శాతం ఎమ్మెల్యే లే లంచం తీసుకున్నారు అని సాక్షాత్ ముఖ్యమంత్రి భహిరంగ ముగానే చెప్పారు అంటే లంచం యే స్థాయిలో తీసుకొంటున్నారు మనం అర్థం చేసుకోవచ్చు 1200 వందల కోట్ల తో నిర్మించిన యాదగిరి నరసింహ స్వామి నిర్మాణం లో డొల్ల తనం చూశాం విశ్వ విద్యాలయాలలో ప్రొఫేసర్ల కాలీలు భర్తీ చేయని పరిస్థితి ఇదేనా అభివృద్ధి కెసిఆర్ సారు అభివృద్ధి అంటే గోర్లు భర్లు పందులు గేదెలు కాదు సారు. మౌలిక సదుపాయాలు త్రాగునీరు సాగునీరు విద్య వైద్యం స్వయం ఉపాధి కల్పన సారు .నిరుపేదలకు నీడ కట్టుకోడానికి బట్ట తినడానికి తిండి ఇవి ముఖ్యం కానీ ఇవి లేవు రాష్ట్రం లో.అరాచక పాలన సాగుతోంది .తెరాసా వస్తె బొంబాయి బొగ్గు భాయి వలసలు వుండవు అంటిరి మరి వలసలు రాష్ట్ర విభజన జరిగాక ఇంకా ఎక్కువ అయ్యాయి ఆసియా ఖండం లోనే గొప్పగా నిర్మించాం సచ్వాలయం అని చెప్పుకొనే మీరు మొదటి రోజే నిర్మాణం లో లోపాలు భయట పడ్డాయి .సారు తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకలు తెరాసా



కండువా లేకుండా చేయాలి ప్రజా ధనం తో మీ పార్టీ ప్రచారం ఎలా నిర్వహిస్తారో చెప్పాలి ప్రతి పక్షాలను పిలవకుండా ఎలా నిర్వహిస్తున్నారు సొమ్మొకడిది సోకొకడిది అన్నట్లు వుంది .ఇక కరెంటు కొని ఫ్రీ ఇస్తున్నారు ఒక్క మేగావ టు అయిన ఉత్పత్తి చేశారా చెప్పండి .ఇదేనా అభివృద్ధి అంటే. ఉద్యోగుల జీతాలు అయిన 1వ తారీకు ఇస్తున్నారా అంటే అదీ లేదు. ఈ కార్యక్రమం లో నియోజక వర్గ టీడీపీ ఇంచార్జ్ మహంకాళి రాజన్న.నాయకులు అక్కినపెల్లీ కాషినాతం . ఓరగంటి భార్గవ్ రామ్.యస్.విజయ్ కుమార్ అడ్వకేట్.నక్క లక్ష్మణ్ .జలెందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు











చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ పాదయాత్రలో ఒక్క ఛాన్స్ అని రాష్ట్ర ప్రజలను మోసం చేసి. నాలుగేళ్ల పాలనలో అంతా అరాచకం తప్ప అభివృద్ధి లేదు.

- కోళ్ల లలిత కుమారి, మాజీ ఎమ్మెల్యే



# అయ్యన్న పాత్రుడు సెల్ఫీ ఛాలెంజ్



ఓయ్ జగన్ రెడ్డి నా నర్సీపట్నం నియోజకవర్గం లో పెదజగ్గంపేట గ్రామంలో ఊరి మొత్తానికి సరిపోయే వాటర్ ట్యాంక్ నేనే కట్టించాను. కాని నువ్వు రంగులేసుకున్నావ్ అందుకే నేను అంటాను చేతకాని ముఖ్యమంత్రివి అని: అయ్యన్న పాత్రుడు



తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉత్తరవాహిని సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద కోటి రూపాయలతో 80 శాతానికి పైగా కళ్యాణ మండపం పూర్తి చేయడం జరిగింది. వైసీపీ అసమర్థ పరిపాలనలో నాలుగేళ్లు గడిచినా కళ్యాణ మండపం పూర్తి కాలేదు. ఇప్పటికైనా కళ్లు తెరవండ్రా.. పేటియం బ్యాచ్: అయ్యన్న పాత్రుడు

## వైసీపీ పాలనలో రాష్ట్రమంతా అరాచకాలు తప్ప అభివృద్ధి లేదు: కోళ్ల

శృంగవరపుకోట మండలం, కొట్టాం గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు ఏర్పాటు సమావేశానికి శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి కోళ్ల లలిత కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజమండ్రిలో జరిగిన మహానాడు విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికి ముందుగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆమె అక్కడికి వచ్చిన గ్రామ ప్రజలకు, మహిళలకు మేనిఫెస్టో గురించి అవగాహన కల్పించారు. జగన్ చేసిన పాదయాత్రలో ఒక్క ఛాన్స్ అని రాష్ట్ర ప్రజలను మోసం చేసి, టీడీపీ హయాంలో ఆర్థికంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పులు చేశారని అన్నారు. అంతే కాకుండా



చంద్రబాబు రాష్ట్రము విడిపోయిన సమయంలో కూడా ప్రతీ పేదవారికి, అన్నివర్గాల వారికీ అనేక సంక్షేమ పథకాలను అందజేశారని అన్నారు. ఈ నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలన లో చేసింది అంతా అరాచకం తప్పా అభివృద్ధి లేదన్నారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్ధంగా ఉండాలి: కోళ్ల రాంప్రసాద్

వేపాడ మండలం, నీలకంఠరాజపురం, బిసగుడిపాల గ్రామాలలో వేపాడ మండలం టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల ప్రజలకు, మహిళలకు మహాశక్తిలో భాగంగా మేనిఫెస్టోలో వరాల జల్లు కురిపించారని, వాటి గురించి వివరించి చెప్పడం జరిగింది. తెలుగుదేశం పార్టీకి ప్రజలు అండగా నిలవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ కోరారు. నాలుగేళ్ళ పాలనలో చేసింది అంతా అరాచకం తప్పా అభివృద్ధి లేదన్నారు.



ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా తెలుగుదేశం పార్టీ అధికారం వస్తాదని ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన మనం సిద్ధముగా ఉండాలని అన్నారు. అదేవిధంగా 2024లో మరల చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా, టీడీపీ అధికారంలోకి వచ్చినంత వరకు మనమందరం కష్టపడి పనిచేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.

## మోదుగుముడి సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన సాయి కళ్యాణి



మే 24వ తేదీన గన్నవరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు, మోదుగుముడి సత్యనారాయణ సతీమణి మోదుగుముడి సునీత విధి నిర్వహణలో గుండెపోటు రావడంతో హాస్పిటల్‌కి చేరుకునే లోపే మార్గమధ్యంలో తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను గన్నవరంలోని వారి నివాసంలో తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కళ్యాణి పరామర్శించి ధైర్యం చెబుతూ, నివాళ్ళు అర్పించి సంతాపం తెలియజేశారు. ఈ నేపథ్యంలో సునీత ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మంగళగిరి మక్కా మస్జీద్ పునఃనిర్మాణానికి నారా లోకేష్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం





మంగళగిరి 26వ వార్డులో పునః నిర్మాణంలో ఉన్న 300 సంవత్సరాల చారిత్రాత్మిక మక్కా మస్జీద్‌కు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. మక్కా మస్జీద్ బాగోగులు చూసే మంగళగిరి అంజుమన్ ట్రస్ట్ బోర్డు కమిటీ సభ్యులు అజ్గర్ అలీ, తస్లీమ్ బాషా బేగ్, షేక్ ఖాదర్ బాబు, షేక్ నాసిర్మక్కా మస్జీద్ స్టీరింగ్ కమిటీ సభ్యులు షేక్ జానీ, షేక్ తంగెళ్ళ, అన్వర్, సుభాని, మాబు సుభాని, షేక్ హుస్సేనా, షేక్ కాలేషా, అబ్దుల్ ఘనిలకు నమాజు అనంతరం టీడీపీ నాయకులు నారా లోకేష్ పంపిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## ప్రపంచంలో తెలుగువారు ఎక్కడున్నా ఆత్మగౌరవంతో జీవించేందుకు ఎన్టీఆర్ పునాదులు వేశారు: ధర్మరాజు



ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని ఆర్.సి పుర వద్ద గల ఇండో పాక్ సరిహద్దు ప్రాంతం వీక్షించడానికి వచ్చిన పర్యాటకుల కు తూర్పు గోదావరిజిల్లా తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ (టిఎన్టియుసి) అధ్యక్షులు యర్రమోతు ధర్మరాజు టిఎన్టీయుసి జెండా చూపి పర్యాటకులను ఆకర్షించారు.



ప్రపంచంలో తెలుగువారు ఎక్కడున్నా ఆత్మగౌరవంతో జీవించేందుకు ఎన్టీఆర్ పునాదులు వేశారని, ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారని, సుమారు వంద దేశాలకు పైగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుపు కుంటున్నారని ఇప్పటివరకు ప్రపంచంలో ఏ ఒక్క నాయకుడికి దక్కని ఖ్యాతి ఎన్టీఆర్ మాత్రమే దక్కిందని ఈ సందర్భంగా ధర్మరాజు ఆప్రాంత వాసులకు తెలియ జేశారు. అలాగే జమ్మూలోని కార్మిక రాజ్య భీమా సంస్థ (ఈ ఎస్.ఐ) ఆసుపత్రి వద్ద, వైష్ణో మాత ఆలయం కాట్రాకు వెళ్లే దారిలో పవర్ డిపార్ట్మెంట్ ట్రాన్స్ఫార్మర్ వద్ద, టిఎన్టియుసి జెండా ఎగరవేసినట్లు ధర్మరాజు తెలియజేశారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింద ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



నారా లోకేష్‌పై కోడి గుడ్ల దాడి జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం. దాడులు చేసి పాదయాత్రను ఆపాలనుకుంటే తెలుగు తమ్ముళ్లు దండయాత్ర చేస్తారనే విషయాన్ని జగన్ గుర్తుంచుకోవాలి

- కింజరాపు అచ్చెన్నాయుడు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు





తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులతో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలపై, సమీక్షించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చం నాయుడు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు

## చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన బీసీ నేతలు



ఇటీవల మహానాడు సందర్భంగా బిసిల రక్షణ చట్టం తెస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించడం పట్ల తెలుగుదేశం పార్టీ బీసీ నేతలు మంగళగిరిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో అధినేత చంద్రబాబు నాయుడును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషులు మాట్లాడుతూ బిసిల దశాబ్దాల పోరాటం బీసీలకు రక్షణ చట్టం. అలాంటి బీసీ రక్షణ చట్టాన్ని అధికారంలోకి వస్తే ప్రవేశపెడతామని చంద్రబాబు తన ఎన్నికల మేనిఫేస్టోలో ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. పార్టీ అవిర్భావం నుంచి బీసీలకు పెద్దపీట వేసిన పార్టీ టీడీపీ అని, మరోసారి చారిత్రకమైన నిర్ణయం తీసుకున్న చంద్రబాబు బిసిల ఆత్మ బంధువుగా నిలిచారని అన్నారు. ఇది బిసిల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం కాబట్టి ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్తామని అని వారు పేర్కొన్నారు. బిసిలంతా సమిష్టిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని నేతలు ఈ మేరకు స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన వారిలో రాష్ట్ర కార్యదర్శులు శీలం వెంకటేశ్వరరావు, పెచ్చెటి బాబు, శెట్టిబలిజ సాధికార కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు, బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వర రావు, నాగుల్ మీరా, అలాగే చింతలపూడి పోలవరం పరిశీలకుడు కోళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షోభంలో రవాణా రంగం.. ఆదుకోండి: ఏపి లారీ ఓనర్స్



టీడీపీ కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును ఎపి లారీ ఓనర్స్ అసోసియేషన్ నేతలు కలిశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల రవాణా రంగంలో ఏర్పడిన సంక్షోభం, తాము పడుతున్న ఇబ్బందులను టీడీపీ అధినేతకు వివరించారు. డీజిల్, పెట్రోల్‌పై రోడ్డు సెస్ కింద రూపాయి వసూలు చేస్తున్నారని, రోడ్ల మరమ్మతులు లేవని, ఓవర్ హైట్ కేసుల పెనాల్టీ గతంలో రూ.1000 ఉంటే నేడు రూ. 20 వేలు చేశారని వివరించారు. కరోనా సమయంలో అన్ని రాష్ట్రాలు లారీ యజమానులకు క్వార్టర్ టాక్స్ మినహాయింపు ఇస్తే మన రాష్ట్రం మాత్రం మినహాయింపు ఇవ్వలేదని తెలిపారు. గ్రీన్ ట్యాక్స్ ను రూ. 200 నుంచి రూ. 20,000 పెంచిన కారణంగా రవాణా రంగం తీవ్ర ఇబ్బందుల్లోకి వెళ్లిపోయిందని తెలిపారు. మరోవైపు క్వార్టర్లీ ట్యాక్స్ ను కూడా 25 శాతం నుంచి 30 శాతం కు పెంచడం వల్ల తాము పడుతున్న ఇబ్బందులను చంద్రబాబు నాయుడుకు వివరించారు. టీడీపీ మానిఫెస్టోలో రవాణా రంగాన్ని ఆదుకునేందుకు అవసరం అయిన నిర్ణయాలు ప్రకటించాలని ఈ సందర్భంగా వారు చంద్రబాబు నాయుడుని కోరారు.



బీసీలకు ప్రత్యేక చట్టం తీసుకువకస్తున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు అచ్చెనాయుడుకి అభినందనలు తెలియజేస్తున్నా మాజీ ఎమ్మెల్సీ అంగర, రాష్ట్ర కార్యదర్శి పెచేట్టి బాబు, స్టేట్ పార్టీ శేషు,రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, గొర్రెల శ్రీధర్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రామలింగేశ్వరావు తదితరులు



దుగ్గిరాల మాజీ ఎమ్మెల్యే మర్రెడ్డి శివరామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

## లోకేష్‌పై కోడి గుడ్లతో దాడి.. జగన్ దిక్కుమాలిన రాజకీయానికి నిదర్శనం: వర్ల కుమార్ రాజా



యువగళం పాదయాత్ర ప్రభంజనం చూసి జగన్‌కి కంటిపై నిద్ర కరువైంది. సెంట్రల్ ఏసీలో కూడా చెమటలు పడుతున్నాయి. అల్లరి, రౌడీ మూకల్ని రెచ్చగొట్టి పాదయాత్రలో గొడవలు సృష్టించాలని ప్రయత్నిస్తున్నారు. నారా లోకేష్‌పై కోడి గుడ్ల దాడి జగన్‌రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనం". అని పామర్రు నియోజకవర్గ టీడీపీ నేత వర్ల కుమార్ రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న మహానాడు వేదికగా ప్రకటించిన మేనిఫెస్టో చూసి జగన్‌రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడు. జగన్ కంచుకోట జమ్మలమడుగులో నారా లోకేష్ చేపట్టిన సభకు వచ్చిన జన ప్రభంజనాన్ని చూసి కడుపు మంటతో దాడి చేయించారు. దాడులు చేసి పాదయాత్రను ఆపాలనుకుంటే తెలుగు తమ్ముళ్లు దండయాత్ర చేస్తారనే విషయాన్ని జగన్ గుర్తుంచుకోవాలని అన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/

"టీడీపీ మేనిఫెస్టోతో సర్కార్‌కు మైండ్ బ్లాక్ అయ్యింది. మాయమాటలతో రాష్ట్రాన్ని జీరో చేశారు. గొడ్డలిపోటుని గుండెపోటుగా చిత్రీకరించారు. అబ్బాయిలే వేసేసారని సీబీఐ తేల్చింది. బాబాయ్ హత్య కేసులో అబ్బాయిలు జైలుకెళ్లడం ఖాయం" - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి





## చిలకలూరిపేటలో ఆకలి తీరుస్తోన్న అన్న క్యాంటీన్

చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం 5వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా ఉచిత భోజన వసతి కల్పించారు. గడియార స్తంభం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ కు విశేష స్పందన లభిస్తోంది. పేదలకు కడుపు నిండా తిండి పెట్టాలన్న మహోన్నత లక్ష్యంతో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. అన్న క్యాంటీన్ వద్ద నిత్యం వందల మంది నిరుపేదలు, పట్టణానికి వలస వచ్చిన కార్మికులు భోజనాలు చేస్తున్నారు. అన్న క్యాంటీన్ ద్వారా రుచికరమైన భోజనాలు అందిస్తున్నారు. అన్న క్యాంటీన్ మెనూలో టమాట పప్పు, వంకాయ కూర, దోసకాయ చట్నీ, సాంబారు, పెరుగు, చల్లని నీరు అందిస్తున్నారు. అన్న క్యాంటీన్ ద్వారా రోజూ 400 మంది అన్నార్తుల ఆకలి తీరుస్తున్నారు.



### జగ్గయ్యపేటలో..

జగ్గయ్యపేట నియోజకవర్గ టీడిపి ఇన్‌చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నడుస్తోంది. అన్న క్యాంటీన్లో 333వ రోజు 754 మంది కడుపునిండా భోజనం చేసినారు.



### అధినేతను కలిసిన తంగిరాల సౌమ్య

వన్ టూ వన్ నియోజకవర్గ సమీక్షలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుని ఉండవల్లిలోని ఆయన స్వగృహంనందు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుక్రవారం కలిశారు. టిడిపి మేనిఫెస్టోలో మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తున్నందుకు సౌమ్యని చంద్రబాబు అభినందించారు. రాయన్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమాయత్తం కావాలని సూచించారు

# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం





### గురజాలలో..

తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోలో రైతులకు సముచితమైన స్థానాన్ని కల్పించినందుకు చంద్రబాబుకి కృతజ్ఞతగా గురజాల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చంద్రబాబు, ఎన్టీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ తెలుగు రైతు కార్యదర్శి బత్తుల మల్లారెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సాధనాల హనుమంతరావు, గురజాల మండల తెలుగు రైతు అధ్యక్షులు అల్లు మాధవరెడ్డి, పట్టణ అధ్యక్షులు జంపా లింగారావు, గురజాల మండల టిడిపి పార్టీ కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, గురజాల పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### తిరువూరులో..

టిడిపి మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా ఉందని హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం తిరువూరులోని 13వ వార్డు తెలుగు మహిళా సంఘాల ఆధ్వర్యంలో చంద్రాబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తిరువూరు మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు పాల్గొని టిడిపి మేనిఫెస్టో గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బ్రొమ్మసాని ఉమామహేష్, సింధు శీను, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మారేపల్లి వంశీ, కొత్తపల్లి చంటి, ఎంగ్రాతిచంద్రం, మంచాల మల్లేష్, కోలికపోగు రామకోటమ్మ, ఎక్కిరాల సావిత్రి, చాట్ల జయమ్మ, మరకాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో వైసిపిని చిత్తుగా ఓడిస్తాం: కన్నా



వినుకొండ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ కి హాజరైన మాజీ మంత్రి, సత్తెనపల్లి టిడిపి ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అధ్వర్యంలో, సత్తెనపల్లి నియోజకవర్గంలో పార్టీ నాయకులందరిని కలుపుకోని వైసిపి పార్టీ అభివృద్ధిని చిత్తుచిత్తుగా ఓడిస్తామని ఆయన అన్నారు. సత్తెనపల్లి లో కోడేల శివరామకృష్ణ పోటీ చేస్తానడపైం ఆ సంగతి అధిష్టానం చూసుకుంటుందని ఆయన అన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పెండేల శ్రీనివాసరావు, టిడిపి జిల్లా నాయకులు కర్ణా అమర సైదారావు, గంథం కోటేశ్వరరావు బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మస్జీద్ నిర్మాణానికి లోకేష్ ఆర్థికసాయం

మంగళగిరి పట్టణం 27 వ వార్డులో నిర్మాణంలో ఉన్ననూర్ మస్జీద్ కు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రూ.లక్ష ఆర్థిక సహాయం ప్రకటించారు. మసీదు స్లాబు నిర్మాణానికి సాయం చేయాలని కమిటీ సభ్యులు నారా లోకేష్‌ను కోరడంతో స్పందించిన ఆయన నగదు ను స్థానిక పార్టీ నాయకుల చేతులమీదుగా మసీదు కమిటీకి గురువారం అందజేయించారు. సమస్యను తెలిపిన వెంటనే తమకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన లోకేష్, టీడీపీ నేతలకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. మస్జీద్ కమిటీ అధ్యక్షులు షేక్ మొహమ్మద్ అలీ, చిన నాగుల్, ఖాసిం, వలి, హజరత్ అలీ, మొహమ్మద్ జానీ, గౌస్ బాషా, ఖాదరీ, అజీమ్, నజీర్ బాషా, గుంటూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు, నియోజకవర్గ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఇబ్రహీం, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ ఫిరోజ్, షేక్ సుభాని, గోవాడ దుర్గారావు, నాయకులు పందేటి తిరుపతయ్య, వాకా మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి వస్తే పేదలకు 20వేల గృహాలు

టీడీపీ అధికారంలోకి రాగానే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నియోజకవర్గంలోని పేదలదరికీ పూర్తిస్థాయి మౌలికసదుపాయాలతో 20 వేలు ఇళ్లు నిర్మించి ఇస్తారని రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య అన్నారు. మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం తాడేపల్లి లోని మహానాడు, కృష్ణ ఒడ్డు నిర్వాసితులతో తెలుగు మహిళ - మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక మహిళల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



## నారా లోకేష్‌పై దాడిని ఖండించిన ప్రత్తిపాటి

నారా లోకేష పై జరిగిన కోడి గుడ్ల దాడిని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఖండించారు. చిలకలూరిపేటలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లోకేష చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజల మన్ననలు పొందుతుంటే వైసీపీ నాయకులు తట్టుకోలేక దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. ఆనాడు చంద్రబాబు సహకరించకపోతే జగన్ పాదయాత్ర చేసే వాడా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇలాంటి దాడులు మానుకోవాలని సూచించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి వైసీపీ నాయకులు బీసీలపై దాడులు, అక్రమ కేసులు, అక్రమ అరెస్టులు చేయిస్తూ బీసీల గొంతు నొక్కుతున్నారు.

- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలోని 6వ వార్డుకు చెందిన పేదలైన సయ్యద్ చాంద్ బాషా, షేక్ బీబ్ జాన్ లు చిరు వ్యాపారాలు చెసుకుంటున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు వారిద్దరికీ తోపుడు బండ్లు అందజేశారు. అనంతరం లబ్ధిదారులు ఇద్దరూ నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.



బాపట్ల జిల్లా, వేమూరు నియోజకవర్గం, వేమూరు మండలం, బలిజేపల్లి గ్రామానికి చెందిన బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అయినా దోప్పలపూడి సుధాకర్ అమ్మగారైన దోప్పలపూడి ధనలక్ష్మి నిన్న రాత్రి మరణించారు. వారి కుటుంబ సభ్యులని పరామర్శించి వారికి ధైర్యం తెలియచేసిన వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, ఇంకా కోగంటి రాజేష్, రామయ్య, యలవర్తి సురేంద్ర ,వేమూరు గ్రామస్తులు తదితరులు నివాళులు అర్పించారు.

## ఎమ్మెల్యే అనిల్ దాహానికి రెండు ప్రాణాలు బలి: కోటంరెడ్డి



నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ ఓట్ల దాహానికి కాలనీ మొత్తం కన్నీరు పెట్టుకుందని. ఎన్నికల స్టంట్ కోసమే వర్క్ ఆర్డర్ లేకుండానే రివిర్మెంట్ పనులు పేరుతో గుంతలు తవ్వరని టిడిపి సిటీ ఇంచార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులతో కలిసి ఇరిగేషన్ అధికారులను కోటంరెడ్డి కలిశారు. భగత్ సింగ్ కాలనీకి సంబంధించి వర్క్ ఆర్డర్ చూపించాలని డిమాండ్ చేశారు. దీనిపై అధికారులు సరైన సమాధానం చెప్పలేక పోయారని, అగ్రిమెంట్ ఉంటే సరిపోతుందని, వర్క్ ఆర్డర్ అవసరం లేదని అధికారులు చెప్పడం పై సీపీఎం నేతలు, కోటంరెడ్డి మండిపడ్డారు. బలైన రెండు ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారరో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి, మూలం రమేష్, కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ అనిల్ కుమార్ తీరుపై మండిపడ్డారు. ఎన్నికల స్టంట్ కోసమే భగత్ సింగ్ కాలనీ వద్ద పెద్ద లోతున గుంతలు తవ్వారని, వాటిల్లో పడి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని, ఈ ఘటనను సుమోటో గా తీసుకుని కాంట్రాక్టర్‌పై . ఎమ్మెల్యే అనిల్ పై కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస జాగ్రత్తలు తీసుకోకుండా సర్వేపల్లి కాలువ పనులు చేసే వారితో గుంతలు తవ్వించి రెండు నిండు ప్రాణాలు పోవడానికి అనిల్ కారకుడు అయ్యాడని మండిపడ్డారు. వాళ్ళ కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు సిఐటియు నేతల అజయ్ కుమార్ నాగేశ్వరరావు నగరం అధ్యక్షులు మామిడాల మధు, షేక్ జహీర్, మాజీ కార్పొరేటర్ ఉచి భువనేశ్వర్ ప్రసాద్, కబీర్ శ్రీనివాసులు, పిట్టి సత్య, కువ్వరపు బాలాజీ,ఆకుల హనుమంత్ రావ్ .కోకు మహేంద్ర రెడ్డి,జకీర్,పసుపులేటి మల్లిఖార్జున, తిరుమల నాయుడు,ప్రశాంత్,మోయుదిన్, వెంకయ్య యాదవ్, నాగేంద్ర, సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు

## టిడిపి ఇన్‌ఛార్జ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



ప్రకాశం జిల్లా మార్కాపురం టిడిపి ఇన్చార్జ్ కందుల నారాయణరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఆయన నివాసంలో కందుల నారాయణరెడ్డి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే పిడతల సాయి కల్పనా రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.

# మేనిఫెస్టో చూసి వైసీపీ నేతల మతి చెడినట్లుంది: వీరంకి



నారా చంద్రబాబునాయుడు పై స్పీకర్ తమ్మినేని సీతారాం చేసిన అనుచిత వ్యాఖ్యలకు, మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోను జోగి రమేష్, కొడాలి నానిలు అపహాస్యం చేసినందుకు నిరసనగా ఉమ్మడి కృష్ణా జిల్లా బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయవాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో తమ్మినేని సీతారాం, కొడాలి నాని, జోగి రమేష్‌ల ఫోటోలను చింపి నిరసన తెలిపారు. రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ మహానాడులో చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోని ప్రకటిస్తే, వైసీపీలోని శాసనసభ్యులు, మంత్రులు ప్రవర్తించిన తీరు జుగుప్సాకరం అన్నారు. స్పీకర్ తమ్మినేని సీతారాం చంద్రబాబుని ఫినిష్ చేస్తానని అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కృష్ణాజిల్లాలో ఉన్న మంత్రి జోగి రమేష్ అసమర్థ మంత్రి అని, చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోని చింపగలిగావు గాని, కోట్లాది ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మేనిఫెస్టోని ఏం చేయగలవు అని ప్రశ్నించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు హయాంలో కట్టిన టిడ్కో ఇళ్లను కూడా ప్రజలకు అందించలేని అసమర్థ చేతకాని మంత్రి జోగి రమేష్ అని అన్నారు. చంద్రబాబు నాయుడు ఇంటి పై దాడి చేసినందుకు జోగి రమేష్ కి మంత్రి పదవి వచ్చిందని, దీనిని బట్టి జోగి రమేష్ స్థాయి ఏంటో ప్రజలకు అర్థమైందని అన్నారు. సైకో జగన్‌కి అరాచక శక్తులను పెంచి పోషించడం తప్ప, పాలన చేతకాదని అన్నారు. జోగి రమేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో దాల్వాకు నీరు ఇవ్వలేని పనికిమాలిన మంత్రి అని, ఇసుక మట్టి, దోచుకుంటున్న అవినీతి పరుడని అన్నారు. కొడాలి నాని లాంటి ఎదవ ప్రపంచంలో ఉండడని తిన్న ఇంటికే కన్నం వేసే రకమని ఎద్దేవా చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి సింహాద్రి కనకాచారి మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల పట్ల ప్రేమతో మేనిఫెస్టో ని ప్రకటిస్తే, జగన్ రెడ్డి సైకో మంత్రులు విమర్శించడాన్ని ఖండించారు. బీసీల పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఎన్టీఆర్ దగ్గర నుండి నారా చంద్రబాబు నాయుడు వరకు బీసీలను ప్రోత్సహిస్తూ, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి కారణమయ్యారన్నారు. రాజ్యాంగ బద్ధమైన స్థానంలో ఉన్న తమ్మినేని సీతారాం స్పీకర్ స్థానానికి మాయని మచ్చ తెచ్చాడని అన్నారు. చంద్రబాబు నాయుడికి జడ్ సెక్యూరిటీ తొలగిస్తే ఫినిష్ అయిపోతాడని, తమ్మినేని చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమన్నారు. చంద్రబాబు నాయుడు కాలిగోటికి కూడా సరిపోవని తమ్మినేనిని హెచ్చరించారు. జగన్ మంత్రివర్గంలో మంత్రులకు రాజ్యాంగం, చట్టం తెలియదన్నారు. తమ్మినేని సీతారాం చేసిన వ్యాఖ్యలపై గవర్నర్ స్పందించాలని, తమ్మినేని ని స్పీకర్ పదవి నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కాకు మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో పై వైసీపీ మంత్రులు, స్పీకర్ తమ్మినేని సీతారాం చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి వైసీపీ నాయకులు బీసీలపై దాడులు, అక్రమ కేసులు, అక్రమ అరెస్టులు చేయిస్తూ బీసీల గొంతు నొక్కుతున్నారన్నారు. ఇటువంటి తరుణంలో మహానాడులో చంద్రబాబు నాయుడు బీసీలు ఊపిరి పీల్చుకునే విధంగా మేనిఫెస్టోని ప్రకటించారని, మేనిఫెస్టోని చూసి జగన్ రెడ్డి అండ్ కో పిచ్చి పట్టి ఏం మాట్లాడుతున్నారో తెలియకుండా, పిచ్చి ప్రేలాపణలు చేస్తున్నారన్నారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే రకం కొడాలి నాని అని, రాజకీయ బిక్ష పెట్టిన చంద్రబాబు నాయుడుని విమర్శిస్తే కొడాలి నాని తన తండ్రిని విమర్శించినట్టే అన్నారు. కొడాలి నానికి రాజకీయ సమాధి చేసే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి సి నగర సాధికారిక కన్వీనర్ మరుపిల్ల తిరుమలేష్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు సింగం వెంకన్న కృష్ణా జిల్లా బీసీ గౌడ్ సాధికారిక కన్వీనర్ శొంఠి శివరాం ప్రసాద్ గౌడ్, ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ్ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు, బీసీ నాయకులు ఆరేపల్లి వెంకటేశ్వరరావు, రాధారపు ఎల్ల బాబు, పెరవల్లి శివకుమార్, కత్తుల మణికంఠ, కుప్పిలి లక్ష్మణరావు, నవిలి రమేష్,నమ్మి భాను ప్రకాష్, కంబాల దుర్గారావు విజయవాడ తూర్పు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు బాజి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

వేరుశనగ విత్తనాల పంపిణీలో అధికార పార్టీ నాయకులు పెత్తనము రాజకీయ జోక్యం విపరీతంగా ఉందని దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలి

– పరిటాల సునీత, మాజీ మంత్రి



# మాన్యం భూములపై కన్నేసిన వైసిపి నేతలపై పార్థుసారథి ఫైర్





పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలోని బూదిలి రెవిన్యూ పొలం బూదిలి గ్రామానికి చెందిన లింగాయతులకు అతి పవిత్రంగా పూజించుకునే కోటి లింగేశ్వర స్వామి ఆలయ మాన్యం భూములపై కొందరు వైసిపి నాయకులు కన్నేసి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఇది దారుణమైన సంఘటనని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జి పార్థసారథి తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. గత 70 సంవత్సరాల కాలంగా కోటి లింగేశ్వర స్వామి ఆలయం ట్రస్ట్ పేరుతో ఆలయ నిర్వాహకులు సర్వే నంబర్ 532 లోని 4.89 ఎకరాలలో 70 సెంట్లు విద్యుత్ సబ్‌స్టేషన్కు విరాళంగా ఇచ్చిన భూమి మినహా మిగిలిన భూమి ఆలయ ట్రస్టు నిర్వాహకుల సాగులోనే ఉందని ఆ భూమిని పూర్వం 1950లో ధరణి బసమ్మ అనే మహిళ ఆలయం యొక్క దూపదీప నైవేద్యం కోసం విరాళంగా ఇచ్చిందని తెలిపారు. అయితే దాదాపు 73 సంవత్సరాల తర్వాత ఈ భూమిలో మాకు అక్కు ఉందని ఉన్నపలంగా సాగులో ఉన్న భూమిలోకి వైసిపి శ్రేణులు కబ్జా చేసేందుకు పంటల తోలి కంది వేయడానికి ప్రయత్నించడం వారి అడ్డగోలు వ్యాపారాలకు నిదర్శనమని ఇప్పటికే ఎన్నో విధాలుగా అక్రమ సంపాదనకు పాల్పడుతున్న స్థానిక ఎమ్మెల్యే అనుచరులు ఏకంగా ఆలయ భూములపై కన్నేయడం దారుణమని వీటిని ప్రజలు గమనిస్తున్నారని తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బూదిలి వద్దగల మాన్యం భూములను పార్థసారథి భూమిని సందర్శించి ఆలయ నిర్వాహకులతో మాట్లాడి చర్చించారు అనంతరం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున తన అనుచరులతో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతు పట్టాలను రద్దు చేసి ఆలయ భూమాలను కాపాడుతాము అని హామీ ఇచ్చారు.

## విత్తనాల పంపిణీలో వైసీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినతి

రైతులకు సకాలంలో అందించాల్సిన వేరుశనగ విత్తనాల పంపిణీలో సైతం వైసీపీ నాయకుల పెత్తనం చెలాయించడం దారుణమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మండిపడ్డారు. చిత్తూరు జిల్లాలో దాలీవాలని వేరుశనగ విత్తనాల పంపిణీ కారణంగా రైతులు నష్టపోతున్నారని, రైతులకు కేవలం 30 కేజీలకే పరిమితం చేయడం సరైంది కాదని, నిర్లక్ష్యాన్ని గురవుతున్న చిన్న సన్నకారు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆయన వేరుశనగ విత్తనాల పంపిణీలో జరుగుతున్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో వేరుశనగ విత్తనాల పంపిణీ తూతూ మంత్రంగా కొనసాగుతుంది. అరకొర విత్తనాలు పంపిణీ చేసి, స్థానిక ఎమ్మెల్యేలు విత్తనాలు పంపిణీ చేస్తున్నట్టు ఫోటోలకు ఫోజులు ఇస్తూ బిల్డప్‌లు ఇవ్వడం దుర్మార్గమన్నారు. ఇప్పటికీ కూడా అన్ని మండలాలలో వేరుసెనగ విత్తనాలు పంపిణీ ప్రారంభం కాలేదు. కేవలం 30 శాతం మాత్రమే విత్తనాలు పంపిణీ చేశారు. అందులోనూ అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికి, అధికార పార్టీ నాయకుల సిఫార్సు చేసిన వారికి మాత్రమే ఇస్తున్నారని, అవి కూడా కేవలం 30 కేజీలు వేరుశనగ విత్తనాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. ఫలితంగా చిన్న, సన్నకారు రైతులు బయట అధిక ధరలకు వేరుశనగ విత్తనాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి



దాపరించిందన్నారు. వేరుశనగ విత్తనాల పంపిణీలో అధికార పార్టీ నాయకులు పెత్తనము రాజకీయ జోక్యం విపరీతంగా ఉందని దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో వేరుశనగ విత్తనాలతో పాటు అంతర పంటల కోసం అలసందులు, జొన్నలు, కందులు, మినుములు వంటి విత్తనాల ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. దీనింతో పాటు మైక్రో న్యుట్రియన్స్, బోరాన్, జిప్సం లాంటి పోషకాలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. రైతులకు అవసరమైన నాలుగు వేరుశనగ విత్తనాలతో పాటు, మైక్రో న్యూట్రియన్స్ అందించాలని కోరారు. వేరుశనగ విత్తనాల పంపిణీలో అధికార పార్టీ నాయకుల సిఫార్సుల్ని పక్కనపెట్టి ప్రతిరైతుకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ,జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేసాక్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్ చౌదరి, రూరల్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ గోవిందరాజులు పాల్గొన్నారు.



టిడిపి మైదుకూరు ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ తనయుడు పుట్టా మహేష్ కుమార్ యాదవ్‌కు మైదుకూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.

## టిడిపిలోకి వలసలు



అచ్చంపేట మండలం పుట్లగూడెంగ్రామా వైసిపి నుండి 10 కుటుంబాల నాయకులు పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## చంద్రబాబును ముఖ్యమంత్రి కావాలని లక్ష్యంతోనే 350 కి.మీ పాదయాత్ర

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని సంకల్పంతో ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం ముండ్లమూడు మండలం వేముల గ్రామ పంచాయితీ వేముల కమ్మవారిపాలెంకు చెందిన తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ యస్.శేషిరెడ్డి, పార్టీకార్యకర్తలు కె.కోటేశ్వరరావు, డి.సోమశేఖర్, ఎన్ .శ్రీనివాసరావు, 26-5-2023తేది ఉదయం5-00 గంటలకు బయలుదేరి పాదయాత్రతో 350 కిలోమీటర్లు నడిచి వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించడానికి తిరుమల చేరుకోడానికి వచ్చినవారు దారి మధ్యలో టిడిపి తిరుపతి పార్లమెంటు కార్యాలయం నందు సేదతీరడానికి కార్యాలయ సిబ్బంది ఏర్పాట్లు గావించిన అనంతరం పార్లమెంట్ అధ్యక్షులు గొల్లనరసింహాయాదవ్



వారి సంకల్పాన్ని అభినందిస్తూ శాలువతో సత్కరించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ మనపార్టీ అధికారంలోకి వచ్చి చంద్రన్నను ముఖ్యమంత్రిగా చూడాలను కొన్న మీ ధృఢ సంకల్పంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలకోరిక కూడా ఆ స్వామివారి ఆశీస్సులతో నెరవేరుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నాలుగేళ్ళ సైకో జగన్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇలాంటి నిరంకుశ దుర్మార్గపు పరిపాలనకు ఆహుతై త్వరితగతిన వైసిపి ప్రభుత్వానికి చమరగీతం పాడలని ఎదురు చూస్తున్నారన్నారు. క్లస్టర్ ఇన్ చార్జ్ శేషిరెడ్డి మాట్లాడుతూ మేము తొలినాటి నుండి పార్టీకి విధేయులం-ఎన్నికలందు కష్టపడి పనిచేసాం కానీ జగన్ మాయమాటలకు మోసపోయి ఒకసారి చాన్స్ ఇవ్వమని ప్రజలందరిని ఏమార్చిరని, ఈ సారి జగన్‌ని ఇంటికి పంపుతామని జనం నిర్ణయించుకొని వున్నరని అన్నారు. ఆదేవదేవుని ఆశీస్సులు చంద్రన్నకు మెండుగా వుండాలని తిరిగి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని కోరుకోడానికే మేము తిరుమల కొండకు పాదయాత్రగా వెళుతున్నామని మీడియా పత్రికలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి చేజర్లమనోహరాచారి, పార్లమెంట్ కార్యదర్శి యశ్వంత్ రెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఎన్నికల సమయంలో 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పాడు ముఖ్యమంత్రి జగన్. మరో ఏడాదిలో చంద్రన్న ప్రభుత్వం రాబోతుంది. తప్పకుండా ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగుల కలలు నిజం చేస్తాం.

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## హామీలను అమలు చేయలేని పరిస్థితి వైసీపీ ప్రభుత్వానిదే: ముద్దరబోయిన



మహానాడు ఏపీ రాజకీయాల్లో సరికొత్త మలుపు తిప్పిందని ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మహిళలకు పట్టం కట్టిన మహానాడు రోజు నుంచి వైసీపీ నేతలకు బ్యాండ్ బాజా ప్రారంభమయ్యిందని అన్నారు. మహానాడు తర్వాత రోజు 18 మంది వైసీపీ మంత్రులు బయటకు వచ్చి అనాలోచితంగా విమర్శలు చేస్తున్నారన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయలేని పరిస్థితి వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం ఏది, 45 ఏళ్ళకి పెన్షన్ ఎక్కడ. ఏదైనా చెయ్యాలంటే చంద్రబాబుకే సాధ్యం. చంద్రబాబు హయాంలో అభివృద్ధి - సంక్షేమం సమపాళ్లలో ఉంటుంది. స్టేజ-డప్పు కనిపిస్తే పర్యాటక శాఖా మంత్రి ఊగిపోర్ది, ఆమె టీడీపీ మానిఫెస్టో గురుంచి ఉలిక్కిపడుతోంది. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఏ ఒక్క పరిశ్రమ రాష్ట్రంలోకి రాలేదు ఫలితంగా ఉద్యోగ అవకాశాలు నానాటికి పడిపోతూ వస్తున్నాయి అని ముద్దరబోయిన విమర్శించారు.

## టిడిపి విడుదల చేసిన మేనిఫెస్టోలో.. పేదలకు అగ్రస్థానం



మహానాడులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో, మహిళలకు, రైతులకు అగ్రస్థానం కల్పించడం నిజంగా సామాన్యులకు వరమని టిడిపి పాలకొల్లు టౌన్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆర్ బి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పెండ్యాల భవానీ అన్నారు. ఈ మేరకు శుక్రవారం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలుపుతూ సోషల్ మీడియా ద్వారా, ఒక ప్రకటన విడుదల చేశారు. టిడిపి విజయమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు

## టీడీపీ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్



తణుకు పట్టణంలో టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ పేదల కడుపు నింపుతుందని టిడిపి నేతల అన్నారు. తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నడుపుతున్న క్యాంటీన్లో శుక్రవారం 223వ రోజు తణుకు పట్టణంలోని పేదలు వృద్ధులు కార్మికులు వికలాంగులు వచ్చి భోజనాలు చేశారు. అన్నదానం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపి వెళ్లారు. టీడీపీ నాయకులు ఏర్పాట్లు పరివేక్షించారు.

## యువగళం పాదయాత్ర పై కోడిగుడ్లు దాడి హేయం



కడప జిల్లాలో యువగళం పాదయాత్రకు లభిస్తున్న అపూర్వ స్పందన చూసి అధికార పార్టీ నాయకులు ప్రొద్దుటూరులో కోడిగుడ్లు తో దాడి చేయడం దారుణమైన చర్యని తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలీసుల సమక్షంలోనే కోడిగుడ్లు విసురుతున్నప్పటికీ పోలీసులు చూస్తూ ఉండిపోయారని ఆయన ఆరోపించారు. అధికారం శాశ్వతం కాదనే విషయం వైసీపీ నాయకులు గ్రహించాలని పేర్కొన్నారు.



## తణుకులో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో సంక్షేమానికి పెద్దపీట వేయడం పట్ల తణుకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తణుకు మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక నరేంద్ర సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తణుకు నియోజవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి మేనిఫెస్టోతో మహిళల సంబరాలు

జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాజమహేంద్రవరం మహానాడులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల మహిళల కోసం టిడిపి మ్యానిఫెస్టో ప్రకటించి మహిళా సాధికారిక కింద మహిళలకు మేలు జరిగే విధంగా పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని నంద్యాల టీడీపీ కార్యాలయంలో గురువారం టీడీపీ రాష్ట్ర ఎస్సీసెల్ అధికార ప్రతినిధి మద్దికెర కైలాస్ అన్నారు. టిడిపినే మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తుందని చంద్రబాబు నాయుడు మరోసారి రుజువు చేసుకున్నాడన్నారు.

## జగద్గురు ఖాదర్ లింగస్వామిని దర్శించుకొన్న తిక్కారెడ్డి

కౌతాళంలోని కొలిచే వారికి కొంగు బంగారం జగద్గురు ఖాదర్ లింగస్వామి 319వ ఉరుసు మహోత్సవ సందర్భంగా శుక్రవారం మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ తిక్కారెడ్డి దర్గాను సందర్శించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖాదర్ లింగస్వామి దర్గా పీఠాధిపతులు ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి శాలవాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఖాదర్ లింగ స్వామి ఆశీస్సులు మీపై ఎల్లవేళలా ఉంటాయని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గ గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి అఖండ మెజార్టీతో పాలకుర్తి తిక్కారెడ్డి గెలుస్తారని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప దని , తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, గారు, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లూరి వెంకటపతి రాజు , టిడిపి జిల్లా కార్యదర్శి కోట్రేష్ గౌడ్ , బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, దమ్మలదిన్నె రమేష్ గౌడ్, ఆర్ఎంపీ డాక్టర్ సెల్ అధ్యక్షులు రాజానంద్, కౌతాళం టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ దని, లింగారెడ్డి, బాపురం వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు, బీసీ సాధికారిక రాష్ట్ర నాయకులు సిద్దు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ నేత తిక్కారెడ్డి జన్మదిన వేడుకలు



కోసిగిలో రేణుక ఎల్లమ్మ దేవాలయం దగ్గర మండల నాయకుల అధ్వర్యంలో నిర్వహించిన మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి తిక్కారెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ నాన్న గారి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన కొడుకుగా ఆయన అడుగుజాడల్లో నడుస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జ్ఞానేష్ , జిల్లా రైతు విభాగం నాయకులు నాడిగేని అయ్యన్న, వాణిజ్య విభాగం నాయకులు భరద్వాజ శెట్టి , రవితేజ శెట్టి , రాజు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## కొత్త ఉత్సాహం, సరికొత్త ఆశలు

మహానాడుతో టీడీపీ క్యాడర్ నూతనోత్సా హంతో ఉరకలేస్తుంది. మహానాడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సామాన్య ప్రజల్లో సరికొత్త ఆశల్ని రేపింది. మహానాడులో టీడీపీ తీసుకువచ్చిన మిని మేనిఫెస్టో కొత్త చర్చకు తెరలేపింది. మహిళకు మణిహారం.. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందడం లేదు. గత టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మహిళల కోసం తీసుకు వచ్చిన పథకాలన్నింటికీ పేరు మార్చి అమ్మఒడి పేరుతో తల్లులకు డబ్బులు అందిస్తోంది. టీడీపీ ప్రకటించిన భవిష్యత్తు గ్యారంటీ హామీలు మహిళల్లో కొత్త ఆశల్ని పుట్టిస్తున్నాయి. ముఖ్యంగా ప్రతీ మహిళకు రూ.1500 నగదు జమ, తల్లికి వందనం పేరుతో సంవత్సరానికి రూ.15 వేలు అందించనుంది. అలానే ఉచిత బస్సు సౌకర్యం, 3 గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి హామీలతో టీడీపీ మహిళల్లో కొత్త ఆశలు రేపింది. బీసీలకు అండగా.. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీలపై దాడులు పెరిగాయి. 26 మంది బీసీ సోదరులు హత్యకు గురైనారు. సుమారు 650 మంది బీసీలపై అక్రమ కేసులను ఈ ప్రభుత్వం బనాయించింది. తెలుగుదేశంపార్టీకి మొదటి నుంచి అండగా ఉన్న బీసీలను అణచివేయాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి చర్యలకు పాల్పడింది. దీంతో బీసీలకు అండగా టీడీపీ తాజాగా తమ మేనిఫెస్టోలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. బీసీ చట్టం ద్వారా వారికి రక్షణ కల్పించేందుకు తమ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టి భరోసాను కల్పించింది. బీసీలవైపునే అనే విషయాన్ని మరోమారు టీడీపీ రుజువు చేసింది. యువగళం భవితకు బంగారు బాట అని చెప్పాలి. అభివృద్ధిలో యువత పాత్ర కీలకం. కానీ రాష్ట్రంలో యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగం పెరిగిపోయింది. ఇందుకోసం యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు రూ. 3 వేలు ఇవ్వనుంది. దీనితో పాటు 20 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తామని చంద్రబాబు ఇచ్చిన మాట యువతలో కొత్త ఆశలు చిగురింప చేశాయి. విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో చంద్రబాబు నైపుణ్యమే వేరనేది తెలుగు జనమెరిగిన సత్యం. భారీ సంఖ్యలో పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా యువతకు ఉపాధి కల్పించడం అలానే రాష్ట్రానికి దారి చూపే ధీనబాంధువుడిగా చంద్రబాబు మిగిలిపోనున్నారు. అన్నదాతకు తోడుగా దేశంలోని అన్నదాతను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. దీంతో రాష్ట్రంలో సగటు రైతు కుటుంబం అప్పుల ఊబిలో చిక్కుకుపోయింది. అన్నపూర్ణ లాంటి రాష్ట్రాన్ని జగన్ మోహన్ రెడ్డి అప్పులపాలు చేశారు. రైతులకు భరోసాను కల్పించేందుకు ఏడాదికి రూ.20000 ఆర్థికసాయం అందించేందుకు 'అన్నదాత' కార్యక్రమం తీసుకువస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. ఇంటింటికి తాగనీరు... తీరనున్న వెతలు.. వైసీపీ ప్రభుత్వం హయాంలో త్రాగునీరు సరఫరా పూర్తిగా నిలిచి పోయింది. దీంతో వేసవి కాలం వస్తే చాలు ఈ నాలుగేళ్లలో ప్రజలు త్రాగునీరు నీటికోసం అల్లాడిపోయేవారు. చాలా గ్రామాల్లో త్రాగునీటిని సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని చెప్పవచ్చు. ఈ తాగునీటి వెతలు తీర్చేందుకు టీడీపీ తన మేనిఫెస్టోలో ఇంటింటికీ నీటి కొళాయిని తీసుకువచ్చింది. రాష్ట్రంలో ప్రజలకు మంచినీటి తిప్పలను తప్పించేందుకు టీడీపీ తీసుకువచ్చిన ఈ నిర్ణయాన్ని సామాన్య ప్రజలు స్వాగతిస్తున్నారు. పూర్ టు రిచ్.. సంపదను సృష్టించడంలో చంద్రబాబుది ప్రత్యేకమైన శైలి. ఆయన హయాంలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందింది. దీనిని కొనసాగించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా తేలిపోయింది. దీంతో రాష్ట్రంలో ఉన్న పేదలు నిరుపేదలుగా మారిపోతున్నారు. ధనికులకు దోచి పెట్టడం కోసమే పరిపాలన అన్నట్లు జగన్ మోహన్ రెడ్డి పాలన సాగుతోంది. వీటిని రూపుమాపేందుకు పూర్ టు రిచ్ అనే నినాదంతో టీడీపీ అధినేత మేనిఫెస్టోను తీసుకువచ్చారు.

# రాష్ట్రంలో సంక్షోభం తప్ప నిజమైన సంక్షేమం ఎక్కడుంది

ఈ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో సంక్షోభం తప్ప ప్రజలకు నిజమైన సంక్షేమ అందించడంలో సియం జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానంద రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ వర్గానికి న్యాయం చేయకుండా నట్టేట ముంచారు. ప్రజలకు వైసీపీపై భ్రమలు తొలగిపోయాయి.ఎస్సీలకు అందాల్సిన పథకాలను ఎత్తివేశారు. బీసీలకు స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ తగ్గించి వారికి తీరని అన్యాయం చేశారు.. నిరుద్యోగులకు ఉపాధి లేకుండా చేశారు.. చివరికి నిరుద్యోగ భృతి కూడా దక్కకుండా చేశారు. ఆసరా అంటూ మహిళలకు అందించాల్సిన రుణమాఫీని సకాలంలో అందించ లేకపోతున్నారు. అస్తవ్యస్త విధానాలతో రైతులను నట్టేట ముంచుతున్నారు. పాలనంతా అప్పులు చేయడానికే సరిపోతుందని సత్యానందరావు వైసిపి ప్రభుత్వం తీరును దుయ్యబట్టారు. ప్రజలు నమ్మి విశ్వసించి వైసిపికి ఓట్లు వేసి గెలిపిస్తే "నాలుగేళ్లుకాలం అంతా ఈ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, నిరంకుశ నిర్ణయాలు తోనే కాలం వెళ్లదీసింది. ప్రజల తీవ్ర అసంతృప్తితో ఆగ్రహంతో ఉన్నారు. పెంచిన ఆస్తి పన్ను, కరెంట్ చార్జీలు తగ్గించాలి.కొత్తగా వేసిన చెత్త పన్ను ఎత్తివేయాలని, యువతకు "జనవరి జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేసి మూడు లక్షలు ఉద్యోగాలు ఇవ్వాలి" ,వారు హామీ ఇచ్చిన విధంగా "మధ్యపా నిషేధం చేసి మహిళల కంట కన్నీరు తుడవాలి". రైతు పంటకు మంచి మద్దతుధర ఇచ్చి వారి కష్టాలు తీర్చాలి, ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన వారి డిమాండ్స్ నెరవేర్చాలి, వారంలో రద్దు అన్న %జ్రాజ% పై నిర్ణయం ప్రకటించాలి, నిత్యావసర వస్తువుల ధరలుతగ్గించి సామాన్య, మధ్య, పేదల ప్రజలుకు అందుబాటులో కి తేవాలి. బీసీ, ఎస్సీ ఎస్టీ లకు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇచ్చినట్లే కార్పొరేషన్ నిధులు అందించి వారికి అండగా నిలవాలి, రాష్ట్రంలో పెట్రోల్, డిజిల్ ధరలు తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న టాక్స్ తగ్గించి ప్రజలకు అందించాలని సత్యానందరావు డిమాండ్ చేశారు.

పార్టీ నాయకులు, కార్యకర్తలు కేడర్ అంతా నాలుగేళ్ల నుండి వైసీపీ వారి అవినీతి, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, భూ కబ్జాలపై ప్రశ్నిస్తూ పోరాటాలు చేస్తోందని, దాన్ని ఓర్చలేక తెలుగుదేశం పార్టీ నేతలుపై, కార్యకర్తలపై కేసులు పెట్టారన్నారు. అక్రమ కేసులుకు భయపడకుండా న్యాయ పోరాటం చేసి, కేసులులో న్యాయస్థానాలను ఆశ్రయించి నేతలు, క్యాడర్ బయటకు వస్తున్నారు. గౌరవన్యాయస్థానాలు చాలా వరకు ఈ ప్రభుత్వం తీసుకుంటున్న న్యాయ బద్ధంగా లేని చర్యలును అడ్డుకుంటూ ప్రతి పక్షాలను, ప్రజలును రక్షిస్తున్నాయని, అన్నారు. ఇప్పటికే జగన్ పాలనపై ప్రజలు పూర్తి ఆగ్రహంతో ఉన్నారు, ఇక చెప్పడానికి ఏమి లేదని "రాబోయే అసెంబ్లీ ఎన్నికల వైసిపిను ఓడిస్తారని సత్యానందరావు ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో ఆలమూరు మండల మరియు కొత్తపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.



రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు

# వైసిపి నాయకులకు దోచిపెట్టే పథకమే వైఎస్ఆర్ యంత్రసేవా

**ప్రభుత్వంపై ధ్వజమెత్తిన టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్రకుమార్**

వైఎస్ఆర్ యంత్రసేవా పథకాన్ని వైసీపీ నాయకులకు దోచిపెట్టే పథకంగా మార్చుకున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయితీపై కొన్న యంత్రాలను ఎక్కడా రైతులకు అద్దె ప్రాతిపదికన ఇచ్చిన దాఖలాలు లేవని మండిపడ్డారు. యంత్రాలను వైసీపీ నేతలు మార్కెట్లో అమ్ముకుంటున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం పొన్నూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టే ప్రతి పథకంలోనూ ఒక దోపిడీ ఉంటుందని, అదేవిధంగా ఆర్భాటంగా గుంటూరులో ప్రారంభిస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో తనవారికి దోచిపెట్టడం కోసం కస్టమ్ హైరింగ్ సెంటర్ల పేరుతో గ్రూపులు ఏర్పాటు చేసి తన పార్టీ నాయకులకు, వారి అన్యాయులకు దోచి పెట్టే కార్యక్రమానికి తెర లేపారని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో అడిగిన వారందరికీ త్రైవాన్స్ స్ప్రేయర్లు, రోటావేటర్లు ఇచ్చామని, రైతు రథాల పేరుతో చాలామందికి ట్రాక్టర్లు ఇచ్చామని ఆయన చెప్పారు. గత సంవత్సరం ములుకుదురు గ్రామంలో హార్వెస్టర్ కోసం బిడిసిసి బ్యాంకులో లోన్ తీసుకొని సోమయ్య అనే పేరుతో డబ్బులు కట్టారని, సబ్సిడీ ఇవ్వమంటే సోమయ్య ఇవ్వకపోవడంతో అప్పుచేసి డబ్బులు కట్టిన రైతు ముక్కా కోటేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం అధికారులకు గాని, నాయకులకు గాని చలనం లేదని అన్నారు. లక్షల రూపాయలు రైతుతో



కట్టించి ఆయనకు సబ్సిడీ ఇవ్వకుండా వేధించడంతో ఆత్మహత్య చేసుకున్నారని, రైతు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వ అధికారుల్లో చలనం లేకపోవడం సిగ్గుచేటని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధానం సరిగా ఉంటే తనకు తానే తన పేరుతోనే వ్యవసాయ యంత్రాలు కొనుగోలు చేసేవాడని ప్రభుత్వ విధానం సరిగా లేనందువల్ల బినామీల పేరుతో లోన్ అప్లై చేసి ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆయన ఆరోపించారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

మేం ఏ రాష్ట్ర మేనిఫెస్టో పెట్టుకుంటామో మీకెందుకు? ప్రజలకు మంది చేయగలమనే దమ్ము మా దగ్గర ఉంది. 98.6 మేనిఫెస్టో అమలు చేశామని చెప్పుకుంటున్న వైసిపి సర్కార్, టిడిపి మేనిఫెస్టో చూసి భయమెందుకో?

- వంగలపూడి అనిత



# లోకేశ్‌పై దాడి అమానుషం




రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్న ప్రజాదరణ చూసి లోకేశ్‌పై కోడిగుడ్లను విసరడం హేయమైన చర్య. ఇలాంటి చర్యలకు ఎవరూ భయపడరు. కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలో పోలీసుల సహకారంతో లోకేశ్ పాదయాత్రలో కోడిగుడ్లు విసిరారు. ఇది ప్రభుత్వ భద్రతా వైఫల్యం. ఇది పోలీసుల సమక్షంలోనే జరిగింది. 113 రోజులుగా జరుగుతున్న యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ముఖ్యమంత్రి జీర్ణించుకోలేకపోతున్నారు. నిన్న జమ్మలమడుగులో, నేడు ప్రొద్దుటూరు పట్టణంలో లోకేశ్ యువగళం పాదయాత్రకు లభించిన అపూర్వ స్పందనను చూసి వైసీపీ నాయకులకు వెన్నులో వణకుపుడుతుంది. అందుకే ఆకతాయి పనులు చేస్తున్నారు. రాజారెడ్డి, ఇబ్రహీం అనే ఇన్స్‌పెక్టర్ల సమక్షంలోనే కోడిగుడ్లు విసరడం జరిగింది. సీఎం ప్రెస్టేషన్‌తో ఇలా చేయిస్తున్నట్లు తెలుస్తోంది. సీఎం సొంత జిల్లాలో పర్యటిస్తాడా? అని సీఎంకు కోపం, ఆక్రోషం వెళ్లగక్కినట్లు తెలుస్తోంది. లోకేష్ పాదయాత్రకు మూడు రోజులు ముందు నుంచి పోలీసు యంత్రాంగాన్ని మేం అలెర్ట్ చేస్తున్నా.. పోలీసులు వైఫల్యం చెందారు. కోడిగడ్లు విసురుతుంటే తెలుగు సైన్యం చేతులు కట్టుకొని ఊరకుండదు. భద్రతా వైఫల్యానికి కారకులైన డీజీపీపై తక్షణం చర్యలు తీసుకోవాలి. కోడిగుడ్లు విసిరినవారిపై కేసులు నమోదు చేయాలి. అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు కట్టినవారిపై, బాధ్యులైన మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి.

- ఆర్. శ్రీనివాసులరెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు



అలిపిరిలో బాంబులకే టీడీపీ అధినేత చంద్రబాబు భయపడలేదు.. మీ అల్లరి మూకల చెత్త కోడిగుడ్లకు ఆయన కుమారుడు లోకేశ్ భయపడే ప్రసక్తే లేదు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ, అల్లరిమూకలతో కోడిగుడ్లు విసిరిస్తూ కవ్వింపు చర్యలకు పాల్పడితే పాదయాత్ర మానుకుంటామా? టీడీపీ కార్యకర్తలకు భయపడి పనికిమాలిన ఎమ్మెల్యే రాచమల్లు తన ఇంటికి కర్డీలతో రక్షణ కల్పించుకున్నారు. ఇలాంటి కవ్వింపు చర్యలతో పాదయాత్రకు రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళ్తాం. పాదయాత్రను నేను అడ్డంకి కల్పించానని చెప్పుకునేందుకే ఎమ్మెల్యే ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నారు. ఎమ్మెల్యే ఇప్పటికైన చిల్లర పనులు, చెత్త పనులు మానుకోవాలి. పాదయాత్రలో ఫ్లెక్సీలు వేసుకునేందుకు మాకు అనుమతి ఉన్నా.. పోలీసులు అధికార పక్షానికి ఊడిగం చేస్తూ కవ్వింపు చర్యలను ప్రోత్సహిస్తున్నారు. కోడిగుడ్లతో దాడికి పాల్పడిన అల్లరిమూకలపై, ఎమ్మెల్యేపై వెంటనే పోలీసులు చర్యలు తీసుకోవాలి. ఈ దాడికి పదింతలు రెట్టించిన ఉత్సాహంతో ముందుకొస్తాం చేతనైతే అడ్డుకోవాల్సిందిగా సవాల్ విసురుతున్నాం.

- మల్లెల లింగారెడ్డి, కడప పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు



కడప జిల్లా పదికి పది సీట్లు గెలిచామనే తలపొగురుతో అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. యువతకు, బీసీలకు, మైనార్టీలకు, ఎస్సీ, ఎస్టీలు అన్ని వర్గాల నుండి యువగళం పాదయాత్రకు మద్దతు లభిస్తోంది. అబద్ధం పుట్టక మునుపు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి పుట్టాడు. లేచిన మొదలు అబద్దాలే అబద్దాలు. రాచమల్లు ప్రసాద్ రెడ్డి రాజ్యాంగం అమలు చేయమని ఎవరు చెప్పారో తెలియాలి. పోలీసులు పబ్లిక్ సర్వెంట్లు.. రాచమల్లు ప్రసాద్ రెడ్డి సర్వెంట్లు కాదు. ప్రజలే న్యాయ నిర్ణేతలు. స్వాలెన్ సర్కిల్ లో పోలీసుల ఎదుట బ్యాలెట్ ఓటింగ్ పెడదాం. లోకేశ్ పాదయాత్ర సమయంలో వైసీపీ నాయకులు ఫ్లెక్సీలు కట్టడం కరెక్టేనేమో ఈ బ్యాలెట్ ఓటింగ్ లో ప్రశ్నిద్దాం. శాంతిభద్రతలు కాపాడాల్సిన ప్రొద్దుటూరు పోలీసులు పూర్తిగా వైఫల్యం చెందారు. పాదయాత్ర, ర్యాలీలు నిర్వహించేటప్పుడు వ్యతిరేక పార్టీవారు ఫ్లెక్సీలు కట్టిన చరిత్ర ఇంతవరకు లేదు. ప్రొద్దుటూరులో సృష్టించారు. వైఎస్ సునీతమ్మ టీడీపీలోకి వస్తోందని ఎవరో పోస్టర్ అంటిస్తే ఆ పోస్టర్ ఎవరు అంటించారో కనిపెట్టలేని దైన్య స్థితిలో ప్రభుత్వం ఉంది. వ్యవస్థలను నాశనం చేశారు. ఒక బకాసురుడు, రాక్షసుడైన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్?పై పోరాడేందుకు బాధపడుతున్నా, ఎమ్మెల్యే చేస్తున్నా అరాచాకాలపై ప్రజలను కాపాడేందుకు బాధపడుతున్నా, సిగ్గుపడుతున్నా, రాజకీయాల కోసం, తన స్వార్థం కోసం ఎమ్మెల్యే ప్రొద్దుటూరు ప్రజల్లో అలజడులు సృష్టించి.. అశాంతిని నెలకొల్పే ప్రయత్నం చేస్తున్నాడు. ప్రొద్దుటూరులో రామమల్లు రాజ్యాంగం నడుస్తున్నా.. ప్రొద్దుటూరు ప్రజల తరపున నిలబడతాం. ఇకపై ఇలాంటి కవ్వింపు చర్యలకు వైసీపీ కార్యకర్తలు పాల్పడాలంటే భయంతో పారిపోయే పరిస్థితి కల్పిస్తాం.

- ప్రవీణ్ కుమార్ రెడ్డి,
ప్రొద్దుటూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్



వైకాప ఫ్రస్టేషన్ తారా స్థాయికి చేరిందని మాజీ మంత్రి జవహర్ అన్నారు. లోకేష్ బాబు యాత్రకు స్పందన చూసి వైసిపికి నిద్రపట్టనట్టుందన్నారు. ప్రత్యక్ష దాడులు పాదయాత్రను ఆపలేవన్నారు. దాడికి ప్రతిదాడికి మేము సిద్ధమన్నారు. పాదయాత్రకు ఆటంకాలు కల్పిస్తున్నారని విమర్శించారు. పాదయాత్ర దండయాత్ర కాకుండ చూసుకోవాలని హెచ్చరించారు. జగన్ లోకేష్‌ను చూసి భయపడుతున్నారన్నారు. భయంతో పిరికిపందలు దాడికి ఉసి కోల్పోతున్నారన్నారు. లోకేష్‌కు హాని జరిగితే జగన్ దే బాధ్యత అన్నారు. ప్రజాస్వామ్యం జగన్ పాలనలో కనుమరుగవుతుందన్నారు.

## దాడి చేసిని వారిపై చర్యలు తీసుకోవాలి: అచ్చెన్నాయుడు



వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో లోకేశ్ చేస్తున్న యువగళం పాదయాత్రలో నారా లోకేశ్‌పై కోడిగుడ్లు విసిరిన వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అన్నారు. పాదయాత్రలో జన ప్రభంజనం చూసి జగన్‌కు ఏసీలో ఉన్నా చెమటలు పడుతున్నాయన్నారు. అందుకే అల్లరి మూకలను రెచ్చగొట్టి అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. లోకేశ్‌పై కోడిగుడ్లు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా, ఎమ్మెల్యే రాచమల్లు ప్రొద్భలంతోనే ఈ దాడి జరిగిందన్నారు.



## ఓర్వలేకే దాడులు: బోండా

లోకేష్ పాదయాత్రపై ప్రొద్దుటూరులో వైసీపీ రౌడీ ముకల దాడి అమానుషమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. జగన్ సొంత జిల్లలోనే వైసీపీ ఉనికికోల్పోయే పరిస్తితిని తట్టుకోలేకే ఈ దాడులు చేస్తున్నారిన విమర్శించారు. రాయలసీమలో లోకేష్ పాదయాత్రకు అపూర్వ స్పందన వచ్చిందన్నారు. డీజీపీ లోకేష్ పాదయాత్రకు భద్రత పెంచాలి అన్ని అనుమతలు ఉన్న వైసీపీ రౌడీ మూకలు పోలీసుల సమక్షంలో దాడి చేశారన్నారు. లోకేష్ పాదయాత్రకు భద్రత పెంచమని డీజీపీని కలుస్తామన్నారు. నిన్న లోకేష్ పాదయాత్ర పై వైసీపీ దాడినీ ప్రజలే తిప్పి కొట్టారన్నారు.



ప్రొద్దుటూరులో యువగలం పాదయాత్రలో నారా లోకేష్‌పై జరిగిన దాడిని చింతకాయుల విజయ్ ఖండించారు. ఆయన మాట్లాడుతూ "చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీరు మీ తండ్రి ఇద్దరు పాదయాత్ర చేశారు .. మీ కుటుంబసభ్యులు పాదయాత్రలు చేశారు .. ఓదార్పు యాత్రలు చేశారు .. ఆ రోజు తెలుగుదేశం పార్టీ తలుచుకుంటే ఈరోజు మీరు ముఖ్యమంత్రిగా ఉండగలిగే వారా ఆలోచించుకోవాలి .. నేడు అధికారం ఉందని మా యువనాయకుడు నారా లోకేష్‌పై ప్రొద్దుటూరులో దాడి చేశారు.. ఈ అధికారం మీకు శాశ్వతమా? ఇటు వైపు కూడా తరం మారింది తీరు మారింది .. రాజకీయ ఉన్మాదంతో విర్రవీగుతున్న కొంత మంది అధికారులనీ మళ్ళీ హెచ్చరిస్తున్నాము.. అన్నీ గుర్తుపెట్టుకుంటాము .. వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాము. జగన్ మోహన్ రెడ్డి వైసీపీ ఎమ్మెల్యేలు , మంత్రుల అండ చూసుకుని రెచ్చిపోతున్న వైసీపీ సైకోలు కూడా భూమి గుండ్రంగా ఉంటుందని గుర్తుపెట్టుకోవాలి.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి పిరికి పంద చర్యలకి నియంతృత్వ పోకడలకి ఎలా బుద్ధి చెప్పాలో ప్రజలకి బాగా తెలుసని" గుర్తుపెట్టుకోవాలన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## జాతీయం



"జంతర్‌మంతర్ వద్ద రెజ్లర్ల ఆందోళన చేసుకునేందుకు అనుమతివ్వాలి. లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ అరెస్టు చేయాలి. నెల రోజులుగా సాగుతున్న ఆందోళనకు ముగింపు పలకాలి. - కిసాన్ సంయుక్త మోర్చా

# 'రాజద్రోహం' ఉండాలి, శిక్షాకాలం పెంచాలి

### లా కమిషన్ సిఫార్సు

రాజద్రోహాన్ని నేరంగా పరిగణించడం కొనసాగించాలని, అంతేకాకుండా శిక్షా కాలాన్ని మూడేళ్ల నుంచి ఏడేళ్లకు పెంచాలని, అయితే కొన్ని సవరణలు అవసరమని లా కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. భారత శిక్షా స్మృతి (ఐపీసీ)లోని సెక్షన్ 124ఏను కొన్ని సవరణలతో కొనసాగించాలని తెలిపింది. విశ్రాంత కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రితు రాజ్ అవస్థి నేతృత్వంలోని కమిషన్ ఈ సిఫారసు చేసింది. రాజద్రోహాన్ని నేరంగా పరిగణించే ఐపీసీ సెక్షన్ 124ఏను కొన్ని సవరణలతో కొనసాగించాలని, ఈ సెక్షన్ కింద నేరస్తులకు మూడేళ్ల జైలు శిక్ష లేదా జీవిత ఖైదు విధించాలని ప్రస్తుత నిబంధనలు చెప్తున్నాయని, మూడేళ్ల శిక్షను ఏడేళ్లకు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి 22వ లా కమిషన్ సిఫారసు చేసింది. భారత దేశ ఐక్యత, సార్వభౌమాధికారాలను పరిరక్షించడం కోసం



ఇటువంటి చట్టం అవసరమని తెలిపింది. రాడికలైజేషన్‌ను ఎదుర్కొనడానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది. రాజద్రోహం (దేశద్రోహం) అనేది వలస పాలకుల నుంచి వచ్చిన చట్టమని చెప్పడం దానిని రద్దు చేయడానికి తగిన కారణం కాదని స్పష్టం చేసింది. రాజద్రోహాన్ని నేరంగా పరిగణించే నిబంధనలు బ్రిటీష్ పాలనా కాలంలో వచ్చాయని, భారత దేశ స్వాతంత్ర్య సమర యోధులపై ఈ చట్టాన్ని ప్రయోగించారని చెప్తూ, దీనిని రద్దు చేయాలని కోరడం సరికాదని, దీనిని రద్దు చేయడానికి అవి సరైన కారణాలు కాదని తెలిపింది. ఆ మాటకు వస్తే మొత్తం భారతీయ న్యాయ వ్యవస్థకు వలస పాలన వారసత్వం ఉందని వివరించింది. సెక్షన్ 124ఏ దుర్వినియోగమవుతోందనే అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు కమిషన్ ఛైర్‌పర్సన్ జస్టిస్ రితు రాజ్ అవస్థి న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్‌కు రాసిన కవరింగ్ లెటర్‌లో తెలిపారు. రాజద్రోహం నిబంధన దుర్వినియోగం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేర శిక్షా స్మృతి (ఐపీసీ) సెక్షన్ 196(3)కి సారూప్యమైన నిబంధనను సీఆర్‌పీసీ సెక్షన్ 154లో చేర్చాలని సిఫారసు చేశారు. ఐపీసీ సెక్షన్ 124ఏ క్రింద నేరానికి సంబంధించిన ఎఫ్ఐఆర్ దాఖలుకు ముందు అవసరమైన విధానపరమైన రక్షణ కోసం ఇటువంటి నిబంధనను చేర్చాలని తెలిపారు.

## రాజౌరీలో ఎన్‌కౌంటర్ ఉగ్రవాది హతం

జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీలో భద్రతా బలగాలతో శు క్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ ఉగ్రవాది హతమయ్యాడు. దస్సాల్ అటవీ ప్రాంతంలో ఈ ఘటన జరగడంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నిషేధిత సంస్థ లష్కరే తోయిబాతో సంబంధం ఉన్న ఇద్దరు ఉగ్రవాదులను బారాముల్లాలో ఆయుధాలు, మందుగుండు సామగ్రితో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని సుహైల్ గుల్జార్, వసీం అహ్మద్ పాటగా గుర్తించారు.

## 9 మంది భారతీయ నావికుల విడుదల

లిబియాలోని జంజోర్ ప్రాంతానికి సమీపంలో జనవరిలో నిర్బంధించిన తొమ్మిది మంది భారతీయ నావికులను లిబియా తిరుగుబాటు బృందం విడుదల చేసింది. నావికులు కామెరూన్ జెండాను కలిగి ఉన్న మాయ 1 ఓడలోని సిబ్బందిలో భాగం. సాంకేతిక సమస్యలను ఎదుర్కొన్న తర్వాత అది పేర్కొన్న ప్రాంతానికి సమీపంలో నిలిచిపోయింది. గ్రీకు కంపెనీ రెడ్‌వింగ్స్ షిప్పింగ్ ఎస్ఏ చే నిర్వహిస్తున్న ఓడ, జావియా నగరంలోని అల్ మాయా పోర్ట్ సమీపంలో ఉన్న అజ్ జావియా అనే స్థానిక సాయుధ బృందంచే దాడికి గురైంది. ఈ బృందం చివరికి నావికుల సిబ్బందిని అదుపులోకి తీసుకుంది. దాదాపు ఐదు నెలల నిర్బంధంలో ఉన్న నావికుల విడుదలకు ఇద్దరు కీలక వ్యక్తులు బెంఘాజీలోని ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ తబస్సుమ్ మన్సూర్, ట్యునీషియాలో భారత రాయబారి న్గులి?ం జాథోమ్ గాంగ్టే కృషి కారణంగానే వీరు విడుదలయ్యారు.

## రెజ్లర్లకు మద్దతుగా నక్సల్స్ బ్యానర్లు

సుమీ రాజప్పన్ ద్వారా: భారత రెజ్లింగ్ ఫెడరేషన్ (డబ్ల్యూఎఫ్ఐ) చీఫ్ బ్రిజ్ భూషణ్ సింగ్‌కు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న మహిళా రెజ్లర్లకు మద్దతుగా ఛత్తీస్‌గఢ్‌లోని కంకేర్‌లో నక్సల్స్ బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. బీజేపీ ఎంపీ అయిన బ్రిజ్ భూషణ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ జనక్‌పూర్ నుంచి ఛోటేబెథియా రహదారిపై బ్యానర్‌ను ప్రముఖంగా ప్రదర్శించారు.

# రెజ్లింగ్ చీఫ్‌పై ఎఫ్ఐఆర్‌లో తీవ్ర ఆరోపణలు

భాజపా ఎంపీ, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ మహిళా అథ్లెట్లను తరిమికొట్టారని, వ్యక్తిగతంగా కూడని ప్రశ్నలు అడిగారని, వారి కెరీర్‌ను ఆసరాగా చేసుకుని లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, మైనర్‌కు రొమ్ముపై చేతులు జోడించి, ఆమెను వేధించారని రెండు ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్టులు, లేదా అతనికి వ్యతిరేకంగా



ఎఫ్ఐఆర్‌లు చెబుతున్నాయి. గత నెలలో ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌లో ఏడుగురు మహిళా రెజ్లర్ల ఫిర్యాదుల ఆధారంగా, రెండు ఎఫ్ఐఆర్‌లు ఆరుగురు రెజ్లర్ల ఫిర్యాదులను కలిపి, మైనర్ తండ్రి ఫిర్యాదు ఆధారంగా విడివిడిగా ఏప్రిల్ 28న దాఖలయ్యాయి. ఏప్రిల్ 21న లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించారు. లైంగిక దుష్ప్రవర్తన ఆరోపణలన్నింటినీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ఖండించారు. 'నాపై ఒక్క ఆరోపణ రుజువైతే, నేను ఉరివేసుకుంటాను, మీ వద్ద (రెజ్లర్లు) ఏవైనా ఆధారాలుంటే, దానిని కోర్టుకు సమర్పించండి. ఎలాంటి శిక్షనైనా స్వీకరించడానికి నేను సిద్ధంగా ఉన్నానని బ్రిజ్ సవాలు చేస్తున్నారు.

మరొక ఫిర్యాదుదారు మాట్లాడుతూ, విదేశాల్లో జరిగిన పోటీలో ఆమెకు గాయం అయినప్పుడు, ఆమె లైంగిక అభివృద్ధికి లొంగిపోతే ఆమె చికిత్స ఖర్చును సమాఖ్య భరిస్తుందని సింగ్ చెప్పారని ఆరోపణలున్నాయి. ఫిర్యాదుదారులందరూ ఒకే విధమైన అనుచితమైన తాకడం మరియు వేధింపుల గురించి వివరించారు.

## ప్రభుత్వ 'ప్రైవేట్ రిక్రూట్‌మెంట్'!

17 మంది సీనియర్ అధికారులను, ముగ్గురు జాయింట్ సెక్రటరీలు, 14 మంది డైరెక్టర్లు, డిప్యూటీ సెక్రటరీలను లేటరల్ ఎంట్రీ మోడ్ ద్వారా నియమించాలని కేంద్రం నిర్ణయించినట్లు గురువారం విడుదల చేసిన అధికారిక ప్రకటన తెలిపింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డిఓ.పీ.టీ) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సీ)ని ప్రైవేట్ సెక్టార్‌కు చెందిన ఈ సీనియర్ అధికారులను ఆరు విభాగాల్లో చేర్చుకోవాలని కోరింది. ఇది నాల్గవ రిక్రూట్‌మెంట్ డ్రైవ్. ఇది 2018లో లాటరల్ ఎంట్రీని ప్రారంభించింది. ప్రభుత్వ శాఖల్లో ప్రైవేట్ రంగ నిపుణుల నియామకం తాజా ప్రతిభను తీసుకురావడానికి, మానవశక్తి లభ్యతను పెంపొందించడానికి ఉపయోగపడుతుంది. జాయింట్ సెక్రటరీలు, డైరెక్టర్లు, డిప్యూటీ సెక్రటరీల పదవులను ఆల్-ఇండియా గ్రూప్ ఎ సర్వీసెస్ అధికారులు నిర్వహిస్తారు.

## బిషప్ రాజీనామాకు వాటికన్ ఆమోదం

గత ఏడాది అత్యాచారం కేసులో అన్ని అభియోగాల నుంచి విముక్తి పొందిన జలంధర్ బిషప్ ఫ్రాంకో ములక్కల్ తన పదవికి రాజీనామా చేశారు. వాటికన్ ఆదేశాల మేరకు గురువారం తన రాజీనామా లేఖను ఆమోదించినట్లు తెలుస్తోంది. కేరళలోని కొట్టాయంలోని కాన్వెంట్‌లో రెండు సంవత్సరాల వ్యవధిలో సన్యాసినిపై పలుమార్లు అత్యాచారం చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఫ్రాంకో 2022 జనవరిలో ట్రయల్ కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. కేసు పెండింగ్‌లో ఉన్న కేరళ హైకోర్టులో ప్రాసిక్యూషన్ అప్పటి నుంచి థట్రియల్ కోర్టు ఆదేశాలను సవాలు చేసింది.

నన్ ఆయనపై పోలీసులకు ఫిర్యాదు చేసిన మూడు నెలల తర్వాత 2018 సెప్టెంబర్‌లో అతని మతసంబంధ విధుల నుంచి రిలీవయ్యాడు. జలంధర్ డియోసెస్‌కు వాటికన్ అడ్మినిస్ట్రేటర్‌ను ఇన్‌చార్జ్‌గా నియమించినప్పటి నుంచి ఫ్రాంకో నామమాత్రపు అధిపతిగా ఉన్నారు. అయితే వాటికన్, ఫ్రాంకోను జలంధర్ డియోసెస్‌కు బిషప్ ఎమెరిటస్‌గా కొనసాగడానికి అనుమతించింది. ఈ పదవిలో ఎలాంటి అధికారం లేదా బాధ్యతలు లేవు.

## కేటరింగ్ సేవల్లో సమూల మార్పులు: రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

ప్రయాణికులకు ఆహార, పానీయాల సరఫరా కోసం ఉద్దేశించిన కేటరింగ్ సేవల్లో సమూల మార్పులు తీసుకు వస్తున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. ఆయా ప్రాంతాల్లోని రుచులు, కాలానుగుణమైన వంటలను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువచ్చే స్వేచ్ఛను ఐఆర్‌సీటీసీకి ఇచ్చినట్లు తెలిపింది. పార్లమెంటు సభ్యులతో కూడిన సంప్రదింపుల కమిటీ సమావేశానికి రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం అధ్యక్షత వహించారు. కేటరింగ్, రైల్వేస్టేషన్ల అభివృద్ధిపై సమీక్షించారు. రోజూ సగటున 1.80 కోట్ల మంది ప్రయాణిస్తున్న రైళ్లలో, స్టేషన్లలో నాణ్యమైన ఆహార లభ్యతపై అనేక సంస్కరణలు తీసుకువచ్చినట్లు ఎంపీలకు మంత్రి వివరించారు.

అంతర్జాతీయ భద్రత, శాంతికి ఉగ్రవాదం నుంచి తీవ్ర ముప్పు పొంచి ఉంది. అన్ని దేశాలు ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి. సంస్కరణల విషయంలో బ్రిక్స్ దేశాలు చిత్తశుద్ధి ప్రదర్శించాలి.

- జైశంకర్, కేంద్రమంత్రి



# సంక్షోభంలో పాక్ ప్రతిపక్షం

### ఇమ్రాన్‌కు ఇక్కట్లు

### పిటిఐలో చీలిక తప్పదా?

### ఇప్పటికే 80 మంది ముఖ్యనేతలు పార్టీకి గుడ్‌బై!

పాకిస్తాన్ మాజీ ప్రధాని, పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) చీఫ్‌కు రోజురోజుకు రాజకీయంగా చిక్కులు పెరుగుతున్నాయి. పాలక సంకీర్ణ ప్రభుత్వంతో పోరాటం చేస్తున్న ఆయనకు సొంత పార్టీ పిటిఐ నాయకుల నుంచి కూడా చిక్కులు తప్పేటట్లు లేవు. ఇది ముదిరిపాకాన పడితే పార్టీలో చీలిక వచ్చే అవకాశాలున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. నెమ్మదినెమ్మదిగా ఒక్కొక్క నేతా పార్టీని వీడుతుండడంతో పిటిఐలో సంక్షోభం తీవ్రస్థాయికి చేరుకుంటోంది. బెదిరింపులతో తన పార్టీని దెబ్బతీసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఇమ్రాన్ ఆరోపిస్తున్నారు. గత నెలలో పాకిస్తాన్ మాజీ ప్రధాని అరెస్టు నేపథ్యంలో జరిగిన హింసాకాండ తరువాత దేశవ్యాప్త అణిచివేత మధ్య ఇమ్రాన్ ఖాన్ రాజకీయ పార్టీకి చెందిన 80 మందికి పైగా సీనియర్ సభ్యులు ఇటీవలి వారాల్లో పార్టీ నుంచి నిష్క్రమించారు. వారంతా తమ రాజీనామాలకు దాదాపు ఒకేరకమైన



కారణాన్ని చూపుతున్నారు. పార్టీ నాయకుడు సాధారణంగా జైలు నుంచి విడుదలైన తర్వాత వార్తా సమావేశాన్ని పిలవడం ఆనవాయితీ అని. దేశ ప్రభావవంతమైన సైన్యం పట్ల తమ నిబద్ధత, విశ్వాసం ప్రకటించే ముందు వారు అశాంతిని ఖండిస్తూ తమ ప్రసంగాన్ని ప్రారంభిస్తారని పిటిఐ నాయకులు భావించారు. కానీ, సైన్యం, సైనిక ప్రధాన కార్యాలయంపై పిటిఐ కార్యకర్తలు దాడులకు దిగి విధ్వంసం సృష్టించినా ఇమ్రాన్ నుంచి తగిన స్పందన లేకపోవడం పార్టీ నాయకుల్లో కొంతమేరకు అసంతృప్తికి గురిచేసింది. దాంతో కొంతమంది రాజకీయాలకు దూరంగా ఉండాలని, మరికొందరు ఇమ్రాన్‌కు దూరంగా ఉండాలని భావించారు.

అవినీతి ఆరోపణలపై ఖాన్‌ను అరెస్టు చేయడం చుట్టూ జరిగిన నాటకీయ సంఘటనలలో అగ్ర నాయకులు సహా వేలాది మంది పార్టీ మద్దతుదారులను అరెస్టు చేసిన తర్వాత పిటిఐకి ఫిరాయింపుల కలకలం వచ్చింది. జరిగిన ఘటనలకు విచారం వ్యక్తంచేయడం మానుకుని ప్రభుత్వానికి సవాళ్లు విసరడం ఇమ్రాన్ సహచరులను ఇరకాటంలోకి నెట్టింది. పార్టీ కార్యకర్తలపై సైనిక విచారణకు అవకాశం కల్పించడం ద్వారా వారి భవిష్యత్తును కూడా ఇమ్రాన్ చిక్కుల్లోకి నెట్టారని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా తయారై తమ రాజకీయ భవిష్యత్తుపై నీలినీడలు సోకే అవకాశాలున్నాయని వారు భావిస్తున్నారు. అందుకే జైల్లో ఉన్న పార్టీ ఉపాధ్యక్షుడు ఖురేషీని పలువురు నేతలు కలిసి పార్టీని చక్కదిద్దాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. ఇమ్రాన్‌పై కూడా సైనిక విచారణకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్న నేపథ్యంలో పార్టీ నాయకుల్లో నాయకత్వంపై పునరాలోచన వచ్చే అవకాశాలున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

### వేదికపై పడిపోయిన బైడెన్!



ఎయిర్ ఫోర్స్ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హఠాత్తుగా కిందకు ఒరిగిపోయారు. ప్రారంభోపన్యాసం చేసి కరచాలనం చేస్తూ ముందుకు సాగిన అధ్యక్షుడు హఠాత్తుగా పడిపోవడంతో అధికారులు కంగారుగా ఆయన వద్దకు పరిగెత్తుకు వచ్చారు. కొలరాడోలో గురువారం జరిగిన యుఎస్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకలో ఈ సంఘటన చోటు చేసుకుంది. గ్రాడ్యుయేట్‌లతో కరచాలనం చేయడానికి ముందుకు సాగిన బైడెన్, దూరంగా వెళ్ళినప్పుడు పోడియం సమీపంలో పడిపోయారు. దీంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, ఎయిర్ ఫోర్స్ అధికారి ఆయన్ని పైకి లేపారు. తరువాత ఎవరి సాయం లేకుండానే బైడెన్ (80) నడిచారు. మిగిలిన వేడుకలకు నిలబడి ప్రజలను పలకరించడం కొనసాగించారు. చరిత్రలో సిట్టింగ్ ప్రెసిడెంట్‌గా అత్యంత వయోవృద్ధుడు.

### పాక్‌లో పేలుళ్లు: ఆరుగురు మృతి

పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో గురువారం జరిగిన పేలుడులో ఒకే కుటుంబానికి చెందిన కనీసం ఆరుగురు మరణించారు. మరో ముగ్గురు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. లాహెూర్‌కు 400 కిలోమీటర్ల దూరంలోని కోట్ అడ్డూ జిల్లాలోని ఓ ఇంట్లో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, దైరా దీన్ పనాహ్ ప్రాంతానికి చెందిన ముహమ్మద్ ఇక్బాల్ స్క్రాప్ వ్యాపారం చేసేవాడు. గురువారం ఉదయం ఇక్బాల్ ఇంటిలోని స్టోర్‌రూమ్‌లో శక్తిమంతమైన పేలుడు సంభవించిందని, అతను, అతని భార్య హసీనా, వారి ఇద్దరు మైనర్ పిల్లలు, ఇద్దరు బంధువులు అక్కడికక్కడే మృతి చెందారని పోలీసులు చెప్పారు.

# భారత్, చైనాల్లో రిపోర్టర్ల బహిష్కరణ

### సంబంధాలు క్షీణించడంతో రెండు దేశాలు పరస్పర చర్యలు

ద్వైపాక్షిక సంబంధాలు స్తంభించిపోవడంతో భారత జర్నలిస్టులను చైనా బహిష్కరించింది.
బీజింగ్‌లో ప్రస్తుతం గుర్తింపు పొందిన ఒక్క భారతీయ రిపోర్టర్ మాత్రమే ఉన్నారు. త్వరలోనే ఆ ఒక్కడూ ఉండకపోవచ్చు. దాంతో రిపోర్టర్ల సంఖ్య సున్నాకు చేరుకుంటుందనిచైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ వ్యాఖ్యానించింది. తమ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలను నొక్కి చెబుతూ, చైనా జర్నలిస్టులపై భారతదేశం అన్యాయమైన, వివక్షా పూరితంగా వ్యవహరించినందుకు ప్రతిస్పందనగా 'తగిన' చర్య తీసుకున్నట్లు చైనా బుధవారం ప్రకటించింది. వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదిక ప్రకారం, ఇటీవలి వారాల్లో చైనా, భారతదేశం నుంచి దాదాపు జర్నలిస్టులంతా పరస్పరం బహిష్కరణకు గురయ్యారు. దేశంలోని మిగిలిన ఇద్దరు చైనా ప్రభుత్వ మీడియా జర్నలిస్టుల వీసాల పునరుద్ధరణను భారత ప్రభుత్వం మేలో తిరస్కరించింది. జిన్హువా మొదటిది, రెండవది చైనా సెంట్రల్ టెలివిజన్. భారతీయ ప్రచురణలకు చెందిన నలుగురు జర్నలిస్టులు ఇప్పటికీ చైనాలో ఉన్నారు.
అయితే కనీసం ఇద్దరిని మళ్లీ దేశంలోకి ప్రవేశించడానికి అనుమతించలేదు. వారి ఆధారాలను ఉపసంహరించుకున్నట్లు సమాచారం ఉన్నప్పటికీ, మూడో వ్యక్తి ఇప్పటికీ చైనాలో ఉన్నారు. 2020లో వివాదాస్పదమైన చైనా-భారత సరిహద్దులో జరిగిన విషాద సంఘటన నుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మాట్లాడుతూ భారతదేశంలో చాలా సంవత్సరాలుగా అన్యాయానికి గురవుతున్నారన్నారు. 2017లో భారతదేశం చైనా జర్నలిస్టుల వీసా చెల్లుబాటును మూడు నెలలు లేదా నెలకు ఎటువంటి కారణం లేకుండా కుదించిందని మావో నింగ్ ప్రతినిధి చెప్పారు.

# ప్రతిపక్ష నేతకు జైలుశిక్షతో అల్లర్లు: 9మంది మృతి

సెనెగల్‌లో అల్లర్ల పోలీసులు, ప్రతిపక్ష నాయకుడు ఉస్మానే సోంకో మద్దతుదారుల మధ్య ఘర్షణలో గురువారం తొమ్మిది మంది మరణించారు. ప్రతిపక్ష నాయకుడు ఉస్మానే సోంకోకు న్యాయస్థానం రెండేళ్ల జైలు విధించింది. దీంతో వచ్చే యేడాది జరగనున్న ఎన్నికల్లో ఆయన పోటీ అవకాశాలపై తీవ్ర సందిగ్ధత ఏర్పడింది. 48 ఏళ్ల సోంకో లైంగిక వేధింపుల ఆరోపణలపై విచారణకు హాజరు కాలేదు. ప్రతిపక్ష నేతను ఇప్పుడు ఎప్పుడైనా జైలుకు తీసుకెళ్లవచ్చని న్యాయ మంత్రిత్వ శాఖ పేర్కొంది. తీర్పు తర్వాత రాజధాని, ఇతర ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగడంతో పోలీసులు సోంకో ఇంటిని చుట్టుముట్టారు. 2021లో మసాజ్ పార్లర్‌లో పనిచేసే 20 ఏళ్ల మహిళపై అత్యాచారం చేసి, చంపేస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడని సోంకోపై ఆరోపణలు వచ్చాయి. ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమని ఆయన ఖండించారు. ఒక క్రిమినల్ కోర్ట్



సోంకోపై అత్యాచారం నుంచి క్లియర్ చేసింది. కానీ శిక్షాస్మృతిలో 21 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తుల పట్ల అనైతిక ప్రవర్తనగా వివరించిన ప్రత్యేక నేరానికి అతన్ని దోషిగా నిర్ధారించింది.
తీర్పు తర్వాత ఇతర నగరాల్లో చెలరేగిన నిరసనల్లో తొమ్మిది మంది మరణించారని అంతర్గత మంత్రి ఆంటోయిన్ ఫెలిక్స్ అబ్దులే డియోమ్ శుక్రవారం తెల్లవారుజామున రాష్ట్ర టెలివిజన్‌లో తెలిపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

దానిమ్మ ఉష్ణ మండలం, శీతాకాలం చల్లగా, ఎండాకాలం వేడిగా ఉండే మెట్ట ప్రదేశాలలో బాగా పండుతుంది. ఇది అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుంది.



# జూన్‌లో టమోటా సాగు రైతులకు ఎంతో మేలు

జూన్‌లో వర్షాలు కురవనున్న నేపథ్యంలో టమోటా సాగు రైతులకు ఎంతో మేలు కలిగిస్తుంది. విపరీత వర్షాలు, ముసురు, మేఘావృత వాతావరణం వల్ల ఏ ప్రాంతంలోనైనా పంట దెబ్బతింటే అప్పుడు టమోట రేట్లు పెరుగుతాయి. టమోటా సాగు చేసేటప్పుడు ఎరపంటగా బంతి మొక్కలను 1:16 నిష్పత్తిలో (ఒక బంతి వరుసకు 16 టమోటా వరుసలు చొ.న) వేసుకోవాలి. పూత దశకు ముందుగా ఎకరాకు 20,000 చొప్పన ట్రైకోగ్రామా బదనికలను వారానికి ఒకసారి చొప్పున 6 వారాలు వేయాలి.





## ఎండల ప్రభావం కోళ్లపై పడకుండా ఇలా చేయండి

వేసవిలో అధిక వేడిని నివారించడానికి పౌల్ట్రీ హౌస్ తూర్పు-పడమర దిశలో ఏర్పాటు చేయాలి. రెండు షెడ్ల మధ్య కనీసం 20 నుంచి 30 అడుగుల దూరం ఉండాలి. వేడి తగలకుండా ఉండటానికి పైకప్పుపై కొబ్బరి, తాటి ఆకులతో కప్పాలి. షెడ్డు పైకప్పు, పక్క గోడలపై ఎప్పటికప్పుడు నీళ్లు చల్లాలి. షెడ్ వైపు నుంచి 3 అడుగుల దూరంలో పైకప్పు అంచు నుంచి తెరలు లేదా కర్టెన్లు వేలాడ దీయాలి. పౌల్ట్రీ ఫారం పరిసరాల్లో నీడనిచ్చే చెట్లు నాటాలి.

# వేసవిలో పశువుల పెంపకం.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు



ఎండల తీవ్రత బాగా పెరుగుతుంది. పగటి ఉష్ణోగ్రతలు 45 నుంచి 50 డిగ్రీల వరకు పెరిగిపోతాయి. అధిక ఉష్ణోగ్రత వల్ల పాడి పశువులు తీవ్ర అనారోగ్యానికి గురవుతాయి. అసౌకర్యానికి లోనవుతాయి.. ఆవుల కంటే గేదెలు ఎక్కువగా వడ దెబ్బకు గురయ్యే అవకాశాలు ఉంటాయి. గేదెలు నల్లగా ఉండడం వల్ల వాటిపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. పశుపోషణ విషయంలో ఎండాకాలంలో కొన్ని ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. వడ దెబ్బ తగలకుండా వీలైనంత వరకు రక్షణ చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే పశువులకు సౌకర్యవంతమైన ఉష్ణోగ్రత 27 డిగ్రీలు మాత్రమే. అంతకంటే ఎక్కువగా ఉంటే ఇబ్బందులు ఎదుర్కొంటాయి. నోట్లో లాలా జలం కూడా తగ్గిపోతుంది. నెమరు వేయడానికి వీలు పడదు. దాహం ఎక్కువగా ఉండి ఎక్కువ నీళ్లు తాగుతాయి. ఫలితంగా మేత సరిగ్గా తినవు. శరీరంలో గ్లూకోజ్, ఎలక్ట్రోలైట్ స్థాయిలు తగ్గిపోయి నీరసించిపోతుంది. పాల ఉత్పత్తి కూడా తగ్గిపోతుంది. వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది. ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండడం, గాలి ప్రసరణ ఎక్కువగా లేకపోవడం, షెడ్లలో ఎక్కువ పశువులు ఉండడం వల్ల ఉక్కపోత, నీటి సౌకర్యం తక్కువగా ఉండడం వల్ల పశువులు వడ దెబ్బకు గురవుతాయి. తూలుతూ నడుస్తూనే అవి పడిపోతాయి. శ్వాస పీల్చుకోవడం కష్టం అవడంతో రొప్పుతుంటాయి. ఇలాంటప్పుడు వడ దెబ్బకు గురైన పశువులను వెంటనే చల్లని ప్రదేశంలోకి తీసుకెళ్లాలి. శరీర ఉష్ణోగ్రత తగ్గించేందుకు నీటితో తడపాలి. కావాలంటే మంచు ముక్కలను కూడా తలపై ఉంచడం చేయవచ్చు, లేదా చల్లని నీటిలో తడిపిన బట్ట, గోనె సంచిని కప్పాలి. సెలైన్ ఎక్కించడం లేదా సోడియం క్లోరైడ్ అందించడం చేయాలి. శరీర ఉష్ణోగ్రత అయినా తగ్గకపోతే సోడియం సాలిసిలైట్, పారసిటమాల్ ఇంజెక్షన్లు చేయాలి. ఎండ తీవ్రత నుంచి తగ్గించేందుకు మంచి గాలి, వెలుతురు ఉండేలా ఏర్పాటు చేసుకోవాలి. షెడ్ ల చుట్టూ సుబాబుల్, అవిసె చెట్లను వేయడం వల్ల చల్లగా ఉంటుంది. పశు గ్రాసం కూడా లభిస్తుంది. పాకల పైకప్పులను తాటాకులతో లేదా గడ్డితో కప్పి ఉంచి వాటిని తడుపుతూ ఉండాలి. చుట్టూ పరిసరాల్లో నీటిని చల్లడం ద్వారా వాతావరణం చల్లబర్చవచ్చు. పశువులను రోజుకి రెండు మూడు సార్లు కడగాలి. ఒకసారి ఈ నీటిలో బ్యుటాక్స్ మందు కలపడం వల్ల పరాన్న జీవులు దూరంగా ఉంటాయి. తాగేందుకు ఎక్కువ నీటిని అందుబాటులో ఉంచాలి. అవి కూడా చల్లగా ఉండేలా చూసుకోవాలి. సులువుగా అరిగించుకునే జావ, గంజి వంటివి ఇవ్వాలి. పచ్చి గడ్డి ఎక్కువగా ఇవ్వాలి. లేదంటే మాగుడు గడ్డి ఇవ్వాలి. మేత కూడా ఉదయం సాయంత్రం ఇవ్వాలి. పచ్చి గడ్డిని పగలు, ఎండు గడ్డిని రాత్రి వేళల్లో అందించాలి. ఎండ వేళల్లో వాటికి విశ్రాంతి ఇవ్వాలి. రైతు ఆర్థిక స్థోమతను బట్టి ఫ్యాన్లు, తుంపర్లు వెదజల్లే మిషీన్లు ఏర్పాటు చేయాలి. కప్పు పై భాగంలో తెల్లని పెయింట్ వేయడం వల్ల సూర్య కిరణాలు పరావర్తనం చెంది వేడి తగ్గుతుంది. వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. ఉప్పు గడ్డను వాటి ముందు పెట్టడం వల్ల అవి వాటిని నాకినప్పుడల్లా ఎలక్ట్రోలైట్స్ అందుతాయి. వేసవిలో వ్యాధి నిరోధక శక్తి తగ్గడం వల్ల ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. కాబట్టి గాలి కుంటు వ్యాధి, గొంతు వాపు, జబ్బ వాపు వంటి వ్యాధులు రాకుండా టీకాలు వేయించాలి. మురుగు నీళ్లు తాగితే జీర్ణ కోశ వ్యాధులు వస్తాయి కాబట్టి శుభ్రమైన నీటిని అందించాలి. ఎప్పటికప్పుడు వాటిని పరిశుభ్రంగా, చల్లగా ఉంచుకోవాలి.